జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 22 ఏప్రిల్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# అల్వాల్‌లో నకిలీ ఫుడ్ సేఫ్టీ అధికారుల అరెస్ట్

## హోటళ్లు, స్వీట్ షాపులపై దాడుల పేరుతో బెదిరింపులు -

## - ఫిర్యాదుతో బయటపడిన మోసం

అల్వాల్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి )అల్వాల్‌లో సంచలనం రేపిన ఘటన బయటపడింది. ఫుడ్ సేఫ్టీ అధికారులమంటూ హోటళ్లు, స్వీట్ షాపులపై దాడులు చేస్తూ వ్యాపారులను బెదిరిస్తున్న ఇద్దరు నకిలీ వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులుగా నటిస్తూ, నకిలీ ఐడీ కార్డులు మరియు విజిటింగ్ కార్డులతో నగరంలోని పలు





# సనాతన ధర్మానికి ధ్రువతార

# ఆది శంకరాచార్యులు

- మంత్రి శ్రీధర్ బాబు
- జెన్-జీ యువతకు అద్వైత సందేశం
- ఘనంగా ప్రారంభమైన శంకరాచార్య వైభవం రథయాత్ర
- ఆది శంకరాచార్య వైభవం రథయాత్రను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు శ్రీ గణేష్, శంకరయ్యలు



బోయినపల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి): సనాతన ధర్మ పరిరక్షణకు భారతీయ తత్త్వశాస్త్ర వినీలాకాశంలో ధ్రువతారలా ప్రకాశించిన మహానుభావుడు ఆది శంకరాచార్యులు అని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సనాతన ధర్మం విపత్కర పరిస్థితుల్లో పడినప్పుడల్లా దానిని రక్షించేందుకు మహానుభావులు అవతరించడం చారిత్రక సత్యమని, అలాంటి కారణజన్ములలో ఆది శంకరాచార్యులు ప్రముఖులని తెలిపారు. ఆదిశంకర జయంతి సందర్భంగా, సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా దేశ ప్రజలకు, ముఖ్యంగా జెన్-జీ యువతకు శంకరాచార్యుల అద్వైత సిద్ధాంతాన్ని పరిచయం చేయాలనే

## బాక్స్ క్రికెట్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీ గణేష్

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలని సూచన



# అంగరంగ వైభవంగా యెన్కెపల్లి మైసమ్మ తల్లి అమ్మవారి బోనాలు



గ్రామమంతా పండుగ వాతావరణంలో మైసమ్మ అమ్మవారి బోనాలు
సంప్రదాయాలు, సంస్కృతి ప్రతిబింబంగా యెన్కెపల్లి బోనాలు
భక్తుల రద్దీతో కిటకిటలాడిన మైసమ్మ తల్లి ఆలయం
పావని బోనం విన్యాసాలతో ఆకట్టుకున్న వేడుకలు

# 45 నిమిషాల్లో అదృశ్యమైన బాలుడు సురక్షితంగా లభ్యం



# అంబేద్కర్ మనవడు భీమ్ రావు అంబేద్కర్ తో ముంబైలో భేటీ అయిన కర్కనాగరాజు

**బాలానగర్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** గ్రేటర్ హైదరాబాద్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు, (ఎ.ఐ.ఎ వై.ఎస్), కార్మిక నాయకుడు కర్కనాగరాజు ఉద్యమ యాత్రలో భాగంగా ముంబాయి కి విచ్చేసిన సందర్భంగా స్థానిక అంబేద్కర్ యువజన సంఘాల నాయకులతో కలిసి ముంబై దాదర్లో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్.భీ.ఆర్. అంబేద్కర్ రెండవ మనవడు బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు భీమ్ రావు అంబేద్కర్ ని అంబేద్కర్ భవన్లో ప్రబుద్ధ ప్రింటింగ్ ప్రెస్ కార్యాలయానికి వెళ్ళి వారిని మర్యాదపూర్వకంగా కుటుంబసభ్యులతో కలిశారు. అనంతరం భీంరావు యశ్వంత్ అంబేద్కర్ ని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కర్క నాగరాజు తాను తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్న పూలే, అంబేద్కర్ల ఉద్యమ కార్యక్రమల భావజాలాన్ని ఆయనకు వివరించారు. వారి మాటలకు భీంరావు స్పందించి, నాగరాజు ని సహృదయంతో అభినందించారు. వారి భుజాన్ని తట్టి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్రం లో చేస్తున్న కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. వీరికి తోడుగా ఈ ఇతిహాసిక భేటీలో స్థానిక భారతీయ సమాజ్



సేవా సమితి మాదిగ (రిజి) కార్యదర్శి కేదాస్ గురునాథ్ మహరాజ్, ఎం.టి.బి.ఎఫ్ నాయకులు ఎల్డి రఘునాథ్ పద్మశాలి, మూలనివాసి మాలజీ, కర్కలోహిత్ రాజ్, కర్కకార్తీక్ రాజ్ ఉన్నారు.

# చిన్నం చెరువు అలుగు నాలా సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం : ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి )** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) దుండిగల్ సర్కిల్ పరిధి బౌరంపేట్ డివిజన్ పరిధిలోని మల్లంపేట్ చిన్నం చెరువు అలుగు నాలా సమస్యను పరిష్కరించేందుకు దాదాపు 9.80 కోట్ల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న నాలా నిర్మాణ పనులతో తలెత్తనున్న సమస్యలను స్థానికులు స్థానిక ప్రజాప్రతినిధుల ద్వారా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ దృష్టికి తీసుకురాగా ఉదయం ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ వివిధ విభాగాల అధికారులతో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ వరద నీటితో ముంపుకు గురవుతున్న కాలనీల ముంపు సమస్య – పరిష్కారంలపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరద నీటితో ముంపుకు గురవుతున్న ప్రాంతాల్లో తీవ్రతను తగ్గించే దిశగా చర్యలు చేపట్టి వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రయోజనాలే తమ ప్రాధాన్యతనని, అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపి సమస్యను పరిష్కరిస్తామన్నారు. ప్రతిపాదిత నాలా నిర్మాణం వల్ల ఎక్కువగా ఆస్తినష్టం జరిగే పరిస్థితి ఉన్నందున గ్రామం శివారు నుంచి కాకుండా పూర్వపు నాలా ద్వారానే నీటి ప్రవాహ దిశకు అనుగుణంగానే కాలువ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలన్నారు. గ్రామస్తుల ఆందోళన మాకు తెలుసని ఈ సమస్యను ఉన్నతాధికారులతో చర్చించి సమస్యను అందరి ఆమోదంతో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండీఏ లేక్స్, ఇరిగేషన్, మున్సిపల్, హైడ్రా విభాగాలకు చెందిన పలువురు అధికారులు, ప్యాక్స్ చైర్మన్ మిద్దల బాల్ రెడ్డి, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్ రవికిరణ్, మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, మాదాసు వెంకటేశం, అర్కల అనంతస్వామి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, శామీర్ పేట హన్మంత్ రావు, ఎంబరి ఆంజనేయులు, విష్ణువర్ధన్ రెడ్డి, నాచారం మురళీ యాదవ్, శంకర్ నాయక్, మరియు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, పలు కాలనీల వాసులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్టలో కబ్జాదారులపై హైడ్రా కొరడా



## - పార్కింగ్ మాఫియా చెర నుంచి కోనేరుకు విముక్తి
## - హర్షం వ్యక్తం చేసిన పూజారి నరహరి, స్థానిక భక్తులు

**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** అనేక దేవాలయాలకు నిలయమైన జగద్గిరిగుట్టలోని చారిత్రక కోనేరుకు (గుండం) ఎట్టకేలకు కొత్త కళ సంతరించుకుంది. కోనేరు ఆక్రమణలకు గురవుతోందని, దానిని కాపాడాలంటూ అక్కడి గోవిందరాజుల స్వామి ఆలయ పూజారి నరహరి కన్నీరుమున్నీరుగా విలపిస్తూ వేడుకున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన విషయం తెలిసిందే. ఆ వీడియోపై స్పందించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో పరిశీలించి కోనేరు పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం మంగళవారం రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కోనేరులోని ఆక్రమణలతో పాటు పేరుకుపోయిన పూడికను పూర్తిగా తొలగించారు. దాదాపు 26 ట్రక్కుల నిర్మాణ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని అక్కడి నుంచి తరలించి కోనేరుకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చారు. సుమారు ఎకరం విస్తీర్ణంలో ఉన్న ఈ కోనేరును కొందరు మట్టితో నింపి పార్కింగ్ కోసం వినియోగించుకుంటున్న క్రమంలో, కబ్జాదారుల ఆక్రమణలకు హైడ్రా చెక్ పెట్టి పునరుద్ధరణ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల స్థానికులు, భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నరహరి మాట్లాడుతూ తన 22 ఏళ్ల పోరాటం ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు. కోనేరును చూడకుండానే తన జీవితం అంతమవుతుందేమోనని ఆందోళన చెందానని, కానీ ఇప్పుడు హైడ్రా రూపంలో సాక్షాత్తూ ఆ భగవంతుడే వచ్చి కోనేరును పరిరక్షించాడని కొనియాడారు. శ్రీ వెంకటేశ్వర స్వామి, హనుమాన్, జగద్గిరిగుట్ట గోవిందరాజుల స్వామి, పోచమ్మ, శ్రీ వాసవి కనకపరమేశ్వరి, శ్రీ నల్ల పోచమ్మ, శివాలయం, పరశురామాలయం, అయ్యప్పస్వామి వంటి అనేక దేవాలయాలు కొలువైన జగద్గిరిగుట్ట నగర ప్రజలందరికీ సుపరిచితమేనని, ఇలాంటి చారిత్రక నేపథ్యం ఉన్న ఆలయ భూములను, కోనేరును కాపాడటం ఎంతో శుభపరిణామం అని అన్నారు. వర్షాలు పడినప్పుడు గుట్టపై నుంచి వచ్చే నీరు ఈ కోనేరులో చేరుతుందని, అవసరమైతే బోర్లు వేసి అయినా నీటితో కోనేరును నింపుతామని ఆయన స్పష్టం చేశారు. కబ్జాలను తొలగించి ఈ బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి, హైడ్రా అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

### కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురి శుభకార్యాల ఆహ్వాన పత్రికలు మరియు వివిధ సమస్యలపై వచ్చిన ప్రజల నుండి వినతులను స్వీకరించిన స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ షాపూర్ నగర్ లోని వారి నివాసంలో నియోజకవర్గానికి సంబంధించిన స్థానిక ప్రజలు పలు సమస్యలపై కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం మరియు అంతర్గత రోడ్లు మరియు ఇతర సమస్యలపై వారిని కలిసి వినతి పత్రాలను అందించారు..వారు తక్షణమే స్పందిస్తూ సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి కొన్నిటిని తక్షణమే పరిష్కరించారు ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మరియు కార్యవర్గ సభ్యులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

### బౌరంపేట్ స్నేక్ పార్క్ లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ఫారెస్ట్ ఆఫీసర్ వినతి



**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి )** ఇటీవల బౌరంపేట్ లోని స్నేక్ పార్క్ లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ, శంభీపూర్ రాజు , బీఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద బౌరంపేట్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోరారు. వెంటనే ఎమ్మెల్సీ ఎమ్మెల్యే స్పందించి మేడ్చల్ జిల్లా ఫారెస్ట్ అధికారి పార్క్ లో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ ఎమ్మెల్సీ ఫోన్ లో అధికారితో మాట్లాడారు. మరియు వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కోరుతున్న ఎమ్మెల్యే సిఫాసు లేఖను మేడ్చల్ జిల్లా ఫారెస్ట్ అధికారి మర్యాదపూర్వకంగా కలిసి అందజేసిన బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎస్వి సురేందర్ రెడ్డి, సరుగారి ధర్మారెడ్డి, పల్పనూరి విష్ణువర్ధన్ రెడ్డి . ఈ సందర్భంగా ఫారెస్ట్ ఆఫీసర్ సానుకూలంగా స్పందిస్తూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు అధికారులతో చర్చించి ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు

### రోడ్డు పక్కన చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారిని జిహెచ్ఎంసి అధికారులు తొలగించారు

**- అర్థాంతరంగా రోడ్డుమీద పడేసి వారి జీవనోపాధికి గండి కొట్టడం దారుణం**

**- కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**



**కూకట్ పల్లి, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళవారం కలిసి నియోజకవర్గంలోని ఇటీవల కొన్ని ప్రాంతాల్లో రోడ్డు పక్కన వ్యాపారం చేసుకుంటూ.. జీవనం సాగిస్తున్న నిరుపేదలను జిహెచ్ఎంసి వారు తొలగించడంతో వారు రోడ్డున పడ్డారు. ఈ విషయాన్ని కమిషనర్ కి తెలియజేస్తూ ఎంతో కాలంగా వారు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ పూలు పళ్ళు వంటివి అమ్ముకుంటూ వచ్చిన ఆదాయంతో కుటుంబాన్ని పోషించుకుంటూ జీవనం సాగిస్తున్నారని, అటువంటివారిని అర్థాంతరంగా రోడ్డుమీద పడేసి వారి జీవనోపాధికి గండి కొట్టడం దారుణమని అన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి తిరిగి వారికి వ్యాపారాలు చేసుకునేటట్టు అధికారులకు సూచనలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్, శ్యామల రాజు తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఆరోగ్యానికి ప్రత్యేక పూజలు- -గోపాల్ నగర్‌లో భక్తి వాతావరణం



**కూకట్ పల్లి, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి) :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యం త్వరగా కుదుటపడాలని కోరుతూ కూకట్‌పల్లి గోపాల్ నగర్‌లో భక్తి భావం ఉట్టిపడింది. ఇటీవల జరిగిన శస్త్రచికిత్స అనంతరం ఆయన శీఘ్ర కోలిక కోసం పవన్ కళ్యాణ్ యూత్ ఫోర్స్ సభ్యులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం గోకుల్ ఫ్లాట్స్‌లోని శ్రీ అభయ వీరాంజనేయస్వామి ఆలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రత్యేక పూజలు, ఆకు పూజలు ఘనంగా జరిగాయి. ఈ పూజలకు ముఖ్య అతిథిగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కోఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గోత్ర నామంతో పూజలు నిర్వహించి, అనంతరం 108 టెంకాయలు కొట్టి ఆయన త్వరగా కోలుకోవాలని భక్తితో ప్రార్థనలు చేశారు. ఆలయం పరిసరాలు భక్తులతో కిక్కిరిసి, "పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి" అనే నినాదాలతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో గోపాల్ నగర్ పవన్ కళ్యాణ్ యూత్ ఫోర్స్ సభ్యులు, జనసేన నాయకులు, కాలనీ వాసులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజా నాయకుడి ఆరోగ్యం కోసం అభిమానులు చేసిన ఈ భక్తి కార్యక్రమం స్థానికంగా విశేషంగా ఆకట్టుకుంది.

## పవర్ లిఫ్టింగ్ లో బంగారు పతకాన్ని సాధించిన శివశంకర్ ని అభినందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ అంబేద్కర్ నగర్ కి చెందిన పాతపల్లి శివశంకర్ తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్ కాంపిటీషన్ లో హనుమాన్ వ్యాయామ శాల నుండి పోటీకి దిగి 59 కేటగిరీలో గోల్డ్ మెడల్ సాధించాడు. ఈ సందర్భంగా పాతపల్లి శివశంకర్ ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పి. కృష్ణ, ప్రభాకర్, కే. రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయసులోనే దళితుల అభ్యున్నతి కోసం కృషి చేయడం అభినందనీయం

### కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి) :** దళిత రత్న అవార్డు స్వీకరించిన అంబేద్కర్ నగర్ అధ్యక్షులు కర్క నిఖిల్ ను మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కర్క నిఖిల్ ని శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ చిన్న వయసులోనే దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తూ, దళితుల్లో చైతన్యం తీసుకురావడం కోసం వివిధ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పెర్మండల టింకు, జెల్ల సాయి, బొమ్మర్తి సతీష్, బొమ్మర్తి లడ్డు, బొమ్మర్తి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణ దాతలుగా మారండి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

- లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డి.







**తలకొండపల్లి ఏప్రిల్21 (ప్రజాజ్యోతి);** రక్తదానం ప్రాణదానంతో సమానమని,అత్యవసర పరిస్థితుల్లో దాతలు ఇచ్చే రక్తం ప్రాణాలను నిలబెడుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని దేవుని పడకల్ గ్రామ సమీపంలోని శ్రీ లక్ష్మీ నరసింహా గార్డెన్స్‌లో మంగళవారం లయన్స్ క్లబ్ మరియు రెడ్ క్రాస్ సోసైటి అధ్వర్యంలో లయన్ పి.అంజిరెడ్డి 150వ రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డిలు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ సభ్యులు రెగ్యులర్ రక్తదాత 149వ సార్లు రక్తదానం చేసిన పి.అంజిరెడ్డి 150వ సారి రక్తదానం చేయడానికి సంకల్పించి,ఇచ్చిన పిలుపుమేరకు 150మంది ఆరోగ్యవంతులైన యువకులు హాజరై మండుటెండల్లో రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయమని వారు పేర్కొన్నారు.ప్రతి ఒక్క వ్యక్తి రక్తదానం చేయాలని,రక్తదానమే ప్రాణదానమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,లయన్స్ జిల్లా గవర్నర్ డాక్టర్ జి మహేంద్ర కుమార్ రెడ్డిలు పేర్కొన్నారు.అంజిరెడ్డిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.అంజిరెడ్డి చేసిన రక్తదానం పట్ల వారు అభినందించారు.రక్తం ఏ ఫ్యాక్టరీలోనూ ఇప్పటివరకు తయారు చేయలేదని కేవలం మనిషి మాత్రమే ఇంకో అవసరం ఉన్న మనిషికి ఇవ్వాల్సిందేనని కాబట్టి ఇలాంటి రక్తదాన శిబిరాలు విరివిగా నిర్వహించాలన్నారు.ఆరోగ్యవంతమైన యువకులు 45 కిలోలు బరువు ఉండి18 ఏళ్లు దాటిన యువకులు ఎవరైనా రక్తాన్ని దానం చేయవచ్చని,రక్తదానం పట్ల అపోహలు తొలగించుకోవాలని, సూచించారు.ఇందులో భాగంగా అంజిరెడ్డి 150సార్లు,వారి యొక్క సతీమణి 52సార్లు రక్తదానం చేయడం పట్ల పుణ్య దంపతులను ఎమ్మెల్యేతో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు అభినందించారు. 150వ సారి రక్తదానం చేసిన లయన్స్ క్లబ్ మెంబర్ అంజిరెడ్డి వారి సతీమణిని శాలువాతో ఘనంగా సన్మానించి ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ పిన్ ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్,ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహా,పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు,ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి,జిల్లా మాజీ గవర్నర్ చెన్న కిషన్ రెడ్డి,డాక్టర్ దామోదర్ రెడ్డి,రీజియన్ చైర్ పర్సన్ జనార్దన్ రెడ్డి,జోన్ చైర్ పర్సన్ జూలూరు లింగయ్య,క్లబ్ అధ్యక్షుడు కే గోవర్ధన్ రెడ్డి,సెక్రటరీ గంప శ్రీనివాస్,కోశాధికారి గంగుల శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ సభ్యులు కండె ఓంకారం,దోమ మోహన్ రెడ్డి,బి,లక్ష్మీనారాయణ,కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,కే.రామ్ రెడ్డి,గుజ్జరి నరసింహ,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు గుజ్జుల మహేష్,రవీందర్ యాదవ్, మల్లేష్, శ్రీశైలం,టీచర్ జంగయ్య, జూలూరు రమేష్,ఎం.చంద్రశేఖర్,వెంకటేష్,రాజు,బిచ్య నాయక్,కుమార్ గౌడ్,అవంచ నరసింహా రెడ్డి,రాజేందర్ తదితరులతోపాటు క్లబ్ పిఆర్ఓ ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

# పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2026 పోటీల్లో సత్తా చాటిన శంషాబాద్ కు చెందిన మానుక భరత్ యాదవ్

### -పవర్ లిఫ్టింగ్ పోటీలలో జూనియర్ స్ట్రాంగ్ మెన్ ఆఫ్ తెలంగాణ సాధించిన భరత్ యాదవ్





**రాజేంద్రనగర్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సనత్ నగర్ లో నిర్వహించిన పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2026 పోటీలలో శంషాబాద్ కు చెందిన యువకుడు మానుక భారత్ యాదవ్ సత్తా చాటారు.వర్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ 2026 తెలంగాణ రాష్ట్ర సబ్– జూనియర్స్ ( బాలురు మరియు బాలికలు) మాస్టర్స్ (పురుషులు– మహిళలు) క్లాసిక్ పవర్ లిపినింగ్ ఛాంపియన్షిప్ 2026 పోటీలు అట్టహాసంగా నిర్వహించారు.పవర్ లిఫ్టింగ్ పోటీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని యాదవ్ ఫిట్నెస్ జోన్ అండ్ జిమ్ కు చెందిన మానుక భారత్ యాదవ్ 74 కేజీల పవర్ లిఫ్టింగ్ చేసి బంగారు పతకం తో పాటు జూనియర్ స్ట్రాంగ్ మెన్ ఆఫ్ తెలంగాణ పథకాన్ని సాధించారు. ఈ పవర్ లిఫ్టింగ్ పోటీలలో 1.జి. భారత్ 93 కేజీల పవర్ లిఫ్ట్ చేసి బంగారు పతకం. 2.నవరత్న కాలియా 105 కేజీలలో పవర్ లిఫ్టింగ్ చేసి బంగారు పతకం సాధించారు. 3.బి. బద్రీనాథ్ 66 కిలో పవర్ లిఫ్టింగ్ చేసి రజత పథకం. 4. భార్గవ్ రాజ్ 66 కేజీల్లో కాంస్య పథకం. 5. కె. వివేక్ 59 కేజీలలో కాంస్య పథకం సాధించారు. యాదవ్ ఫిట్నెస్ జోన్ అండ్ జిమ్ కోచ్ లక్ష్మీనారాయణ యాదవ్ మాట్లాడుతూశంషాబాద్ కు చెందిన యువకుడు మానుక భరత్ యాదవ్ తెలంగాణ రాష్ట్రంలోనే జూనియర్ స్ట్రాంగ్ మెన్ ఆఫ్ తెలంగాణ పథకం సాధించడంతో తమకే ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అంతే కాకుండా మరో ఐదుగురిలో ఇద్దరు బంగారు పతకం, ఒక రజత పథకం, మరో రెండు కాస్య పథకాలు సాధించడం శంషాబాద్ కి గర్వకారణం అన్నారు. వారందరికీ కంగ్రాచులేషన్ తెలుపుతున్నాను అని తెలిపారు.

# కమిషనర్ జి సృజన ఐఏఎస్ ను కలిసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ జి. సృజన ఐఏఎస్ ని సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.శేరిలింగంపల్లి డివిజన్ లో నూతనంగా నిర్మాణం చేపట్టబోయే ఫ్లైఓవర్ అభివృద్ధి వలన రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని.. కానీ ఈ ప్రాంతంలో గత 30 ఏళ్లు గా నివసిస్తునటువంటి పేద కుటుంబాలకు చెందినవారు ఉన్నందున వారిని దృష్టిలో పెట్టుకుని ఫ్లైఓవర్ పనులను 30 మీటర్ల వరకు మాత్రమే కుదించి భూసేకరణ చేపట్టి ఫ్లైఓవర్ నిర్మాణం ఏర్పాటు చేసి సౌకర్యవంతమైన రవాణా సౌకర్యాన్ని కల్పించాలని.. అలాగే తారానగర్ మార్కెట్ మెయిన్ రోడ్డు ను 80 ఫీట్ లకు కుదించి మెయిన్ రోడ్డు అభివృద్ధి పరచాలని కమిషనర్ ని కోరిన కార్పొరేటర్.సీఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా సైబరాబాద్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు,పట్టణాభివృద్ధిపై సైబరాబాద్ కమీషనర్ సృజన దృష్టి సారించిన్నట్లు కార్పొరేటర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్,సీనియర్ నాయకులు మిరియాల రాఘవరావు,జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.



# జేఈఈ మెయిన్లో రెసోనెన్స్ అద్భుత ప్రతిభ

## - ప్రతి క్యాంపస్ నుంచి అత్యుత్తమ ర్యాంకులు





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** జేఈఈ మెయిన్ 2026లో రెసోనెన్స్ అద్భుత ప్రతిభ కనబరిచింది. ఆల్ ఇండియా ర్యాంక్ 12 సహా అనేక మంది విద్యార్థులు టాప్ 1000లో చోటు సంపాదించారు. 99 పర్సెంటైల్లో అధిక సంఖ్యలో విద్యార్థులు నిలిచారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమేటిక్స్ ఈ మూడు సబ్జెక్టులలో విద్యార్థులు సమానంగా ప్రతిభ చూపారు. ఈ విజయాన్ని పురస్కరించుకుని మాదాపూర్లోని అశ్రయ కన్వెన్షన్స్లో వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులను తల్లిదండ్రులు, అధ్యాపకుల సమక్షంలో సత్కరించారు. ఈ సందర్భంగా ఫిజిక్స్లో 100 పర్సెంటైల్ సాధించిన సాకేత్ రెడ్డికి రెసోనెన్స్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ (తెలంగాణ ఢ ఆంధ్రప్రదేశ్) డైరెక్టర్ పూర్ణచంద్రరావు చేతుల మీదుగా రూ. లక్ష నగదు బహుమతి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జేఈఈ మెయిన్ వంటి పరీక్షల్లో విజయం సాధించాలంటే నిరంతర శ్రమతో పాటు బేసిక్ అంశాలపై అవగాహన అవసరమన్నారు. మా విద్యార్థులు ఈ రెండింటిపై దృష్టి పెట్టారన్నారు. రెసోనెన్స్లో ఫలితాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల్లో బలమైన విద్యా పునాది ఏర్పడేలా కృషి చేస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో ధైర్యంగా పోటీ చేసే స్థాయికి వారిని తీర్చిదిద్దడం మా లక్ష్యమన్నారు. ఈ ఫలితాలు మా విద్యార్థుల కష్టానికి, అధ్యాపకుల మార్గదర్శకతకు నిదర్శనమన్నారు. జేఈఈ మెయిన్ ఫలితాల్లో మరోసారి విజయం సాధించామన్నారు. రెసోనెన్స్ హైదరాబాద్ ఐఐటీ–జేఈఈ అభ్యర్థుల కోసం ప్రాధాన్య ఎంపికగా నిలుస్తోందని పేర్కొన్నారు. జేఈఈ మెయిన్ 2026 ఫలితాలలో ఆల్ ఇండియా ర్యాంక్ 12ను అభినవ్ చిత్తూరి సాధించారు. సాకేత్ రెడ్డి ఫిజిక్స్లో 100 పర్సెంటైల్ సాధించారు. 94 మంది విద్యార్థులు 99 పర్సెంటైల్కు పైగా సాధించారు. 852 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లో 99 పర్సెంటైల్ సాధించారు. రెసోనెన్స్ హైదరాబాద్ అన్ని క్యాంపస్ల నుంచి ఉత్తమ ఫలితాలు నమోదయ్యాయి.

# అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను విజయవంతం చేయండి

## - నాలుగు లేబర్ కోడులను రద్దు చేసేవరకు పోరాడుదాం

## -రంగారెడ్డి జిల్లా ఏఐటియుసి కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాడాలనే పిలుపుతో అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ రామ్ చరణ్ ఆయిల్ మిల్ చౌరస్తా దగ్గర మరియు మైలార్దేవుపల్లి చౌరస్తాలో అంతర్జాతీయ మేడే దినోత్సవం గోడ పత్రికను మంగళవారం కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు కార్మిక వర్గం పోరాటాలు నిర్వహించాలని కార్మిక వర్గానికి వనంపల్లి జైపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. కాటేదాన్, గగన్ పాడ్, తదితర ప్రాంతాలలో వేలాదిమంది కార్మికులు ఉన్నారని కార్మికులకు మరియు ఉద్యోగులకు కనీస వేతనాలు 26 వేల రూపాయలు అన్ని రంగాల కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని ఆయన వాపోయారు కాంట్రాక్టర్లు కార్మికులపై పెత్తనం చేస్తూ ఆర్థిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవం మే డే ను నాలుగు లేబర్ కోడుల రద్దు చేసే వరకు పోరాట కేంద్రంగా కార్మిక వర్గం మేడేను నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ మండల ఏఐటీయూసీ అధ్యక్షులు సాయిలు, ఉపాధ్యక్షులు రాజు, మండల నాయకులు జాషువా, సురేష్, మనోజ్, శ్రీను, రమేష్, పరమేష్, కృష్ణ, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# యువత పొగాకు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

## -మిమ్స్ ప్రొఫెసర్ కే.శివరామకృష్ణ



**మేడ్చల్, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** విద్యార్థులు, యువత మాదకద్రవ్యాల వాడకాన్ని తగ్గించాలని అలాగే వాటికి యువకులు బానిసలుగా మారవద్దని మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రెసిడెంట్, ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ పిలుపునిచ్చారు. ఎల్లంపేట్ మున్సిపాలిటీ మెడిసిటీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఘనపూర్ కు చెందిన ఈ.ఎన్.టి విభాగం ఆధ్వర్యంలో తల అలాగే గొంతు క్యాన్సర్ పై ప్రత్యేక అవగాహన వారోత్సవాలను మంగళవారం నిర్వహించారు. గత వారం రోజులుగా నిర్వహించిన అవగాహన వారోత్సవాలలో ఉచిత పరీక్షలు, ప్రజలకు క్యాన్సర్ వ్యాధి పై ప్రత్యేక అవగాహన శిబిరాలు, వైద్య విద్యార్థులకు లఘు చిత్రాలు, స్కిట్స్, రంగోలి సహా పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించామని మిమ్స్ సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా మిమ్స్ ప్రెసిడెంట్, ప్రొఫెసర్ కె. శివరామకృష్ణ మాట్లాడుతూ.. ప్రారంభ దశలోనే క్యాన్సర్ వ్యాధిని గుర్తిస్తే సరైన వైద్య చికిత్సతో పూర్తిగా నివారించవచ్చని సందేశాన్ని చేరవేశారు. ముఖ్యంగా భారత భవిష్యత్తు అయినటువంటి యువతరం పొగాకు, గుట్కా, మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతున్నారని, వాటి వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. ఆరోగ్యవంతమైన సమాజమే భారత దేశ పురోగతికి ఎంతో దోహద పడుతుందని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పొగాకు, గుట్కా వినియోగం వలన తలెత్తే పెను ప్రమాదాల పట్ల అవగాహనను కల్పించిన ఈ.ఎన్.టి విభాగాన్ని ఆయన అభినందించారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన తల, గొంతు ఈ.ఎన్.టి సర్జన్ డా. పి. అచ్యుత్ మాట్లాడుతూ.. దేశంలో వచ్చే క్యాన్సర్లలో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలను పరిశీలిస్తే రెండవ స్థానంలో నోరు గొంతుకు వచ్చే క్యాన్సర్లే ఉన్నాయని వివరించారు. ఇందుకు ప్రధానంగా పొగాకు ఉత్పత్తులను విరివిగా వినియోగించడమేనని, వాటికి దూరంగా ఉంటే క్యాన్సర్ మహమ్మారి బారిన పడకుండా కాపాడుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో మిమ్స్ ఈ.ఎన్.టి విభాగం వైద్య విద్యార్థులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** వంపుగూడ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద రాయగట్ల కృష్ణ కిట్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ చలివేంద్రం ద్వారా పాదచారులు, కార్మికులు, స్థానిక ప్రజలు ఉపశమనం పొందుతారని పేర్కొన్నారు. సమాజ సేవలో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నవీన్ గౌడ్, భద్రుద్దీన్ మల్లారెడ్డి, గణేష్ కృష్ణ గౌడ్ తదితరులు, అలాగే కాలనీ వాసులు, ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



# కాప్రా పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా చక్రస్నానం



**ఉప్పల్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** కాప్రా చెన్నకేశవ స్వామి ఆలయంలో 14 సంవత్సరాల క్రితం ప్రతిష్ఠించిన శ్రీ జయమంగళ పంచముఖ ఆంజనేయ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా సుదర్శన హోమం, హనుమాన్ హోమం, జాంబవంతుని హోమం చక్ర స్నానం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సమీప కాలనీల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై భక్తి శ్రద్ధలతో పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, విశ్వహిందూ పరిషత్ ఆల్ ఇండియా గవర్నింగ్ కమిటీ సభ్యులు రాఘవులు, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సభ్యులు లక్ష్మీ శేఖర్, మాజీ కార్పొరేటర్ మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, ఈఓ కృష్ణమా చార్యులు, మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నల్లూరి శివరామకృష్ణ ప్రసాద్, డాక్టర్ కొండారెడ్డి, డీఎన్, ప్రసాద్, కమిటీ మాజీ సభ్యులు పీసర మల్లారెడ్డి, నరేందర్ గౌడ్, శంకర్ బాబు, మురళి పంతులు, విజయేందర్ రెడ్డి, మోహన్, గజేందర్ రెడ్డి, ఆలయ జూనియర్ అసిస్టెంట్ టి. శ్రీనివాస్, ముఖేష్, మోహన్, విశ్వం తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. సోలిస్ కంటి ఆసుపత్రి సిబ్బంది సేవలు అందజేశారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వద్యావత్ దేవుల నాయక్ కు వివాహ పత్రిక అందజేసిన


## -సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్



**కొత్తూర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** ఈనెల 30వ తేదీన అయ్యప్ప టెంపుల్ పరిధిలోని కింగ్ ప్యాలెస్ లో సిడి తాండ సర్పంచ్ గబ్రు చౌహాన్ అన్న కుమారుడు భాస్కర్ వివాహానికి రావాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు వద్యావత్ దేవుల నాయక్ కు వివాహ పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రోడ్డుపైన విరిగిపడ్డ చెట్టు కొమ్మలను వెంటనే తొలగించాలి

## మున్సిపల్ అధికారులను కోరిన రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురందరెడ్డి



**కూకట్ పల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** ఇటీవల ఈదురుగాలతో కూడిన భారీ వర్షానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో భారీగా చెట్లు విరిగిపడ్డాయని వెంటనే వాటిని తొలగించేందుకు మున్సిపల్ అధికారులు చొరవ తీసుకోవాలని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. అనంతరం జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలో ఇటీవల కురిసిన గాలి, వాన, వర్షానికి చెట్టుకొమ్మలు విరిగి రోడ్డు అడ్డంగా పడిపోయాయని, వాహనదారులు వెళ్లి రావడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కమిటీ సభ్యులు వి శ్రీనివాసరావు వాటిని తొలగించి పక్కకు కుప్పలుగా వేయడం జరిగిందని అన్నారు. కావున మున్సిపల్ అధికారులు సిబ్బంది త్వరలోనే చెట్టుకొమ్మలు తొలగించవలసిందిగా కమిటీ సభ్యులు, కాలనీవాసులు అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి కోరారు.

## సురంగల్ 14వ వార్డులో పారిశుద్ధ్యానికి ప్రాధాన్యం: రోడ్ల పక్కన చెట్ల పొదల తొలగింపు

### పాముల బెడదకు చెక్ కౌన్సిలర్ శ్రీధర్ చర్యలకు ప్రజల హర్షం



**మొయినాబాద్: ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సురంగల్ 14వ వార్డులో పారిశుద్ధ్య కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయి. రోడ్లకు ఇరువైపులా విపరీతంగా పెరిగిన చెట్ల పొదలు, ఇళ్ల మధ్య పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని డోజర్, ట్రాక్టర్ల సహాయంతో తొలగించి రహదారులను శుభ్రపరిచారు. ఈ పనులను వార్డు కౌన్సిలర్ కర్రోల్ల శ్రీధర్ పర్యవేక్షణలో చేపట్టారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ శ్రీధర్ మాట్లాడుతూ, 99 రోజుల ప్రణాళికలో భాగంగా వార్డులో ఉన్న సమస్యలను మున్సిపల్ చైర్మన్, కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వారి సహకారంతో వెంటనే యంత్రాలు ఏర్పాటు చేసి పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. చెట్ల పొదలు అధికంగా పెరగడంతో పాములు, పురుగుల బెడద పెరిగి ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. వార్డు ప్రజల ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని తక్షణమే స్పందించి ఈ చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ ఎలుగంటి ఎట్టయ్య గౌడ్, కందికొండ శ్రీకాంత్, ఎలుగంటి లోకేష్ గౌడ్, ముద్దపురం రాఘవేంద్ర గౌడ్, చాకలి యాదయ్య తదితరులు పాల్గొన్నారు. పారిశుద్ధ్య పనుల వల్ల పాముల బెడద తొలగిపోయిందని, ఇప్పుడు భయపడకుండా బయట తిరగగలుగుతున్నామని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. సమస్యను వేగంగా పరిష్కరించిన కౌన్సిలర్ శ్రీధర్‌కు వార్డు వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువు సుద్దరికరణ పనులు ప్రారంభం

### - హైడ్రా అధికారులతో మాట్లాడిన సాయి జన్ శేకర్



**ఉప్పల్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులలో భాగంగా ఈరోజు హైడ్రా అధికారులు సుందరీకరణ ఏజెన్సీ అధికారి యూనస్ వారి సిబ్బందితో కలిసి హెచ్‌ఎంటి నగర్ పెద్ద చెరువు యొక్క తూర్పు భాగము ఇందిరానగర్ వైపు పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ చెరువులో పూర్తిగా గుర్రపు డెక్కను ఉండడంతో విపరీతమైన దోమలతో నాచారం ప్రజలు అవస్థలు పడుతున్నారని తొందరగా చెరువులో నీటిని ఖాళీ చేయాలని కోరడం జరిగింది మరో వారం రోజుల్లో చెరువు ఖాళీ చేసే పనులు ప్రారంభిస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కట్ట బుచ్చన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బన్నాల

### -చిల్కానగర్ డివిజన్లోని 1 కోటి రూపాయలతో నిర్మించిన అజమత్ నగర్ కల్వర్టు రోడ్ పనులు పూర్తి

### - 15 రోజులలో ప్రజలకు అందుబాటులోకి తెస్తాం



**ఉప్పల్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** చిల్కానగర్ డివిజన్లోని అజ్మత్ నగర్ కాలనీలో ఇరిగేషన్ నాలా పై 1 కోటి రూపాయల వ్యయంతో నిర్మించిన కల్వర్టు పనులు మరియు రెండు వైపుల జజ రోడ్ పనులు పూర్తయ్యాయని 15 ను రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తేస్తామని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పూర్తయిన కల్వర్టు వద్ద రోడ్ పనులను పర్యవేక్షిస్తూ కల్వర్టు నుండి కిందికి దిగే రెండు వైపుల సిసి రోడ్డు పనులను కూడా పూర్తి అయ్యాయని క్యూరింగ్ నిమిత్తం 15 రోజులలో ప్రజలకు అందుబాటులోకి తెస్తామని అన్నారు ఈ కల్వర్టు నిర్మాణం వలన సికింద్రాబాద్ వైపు నుండి కళ్యాణ్ పూరి మీదుగా చిల్కానగర్ మరియు బోడుప్పల్ కి వెళ్లే ప్రజలకు కాలనీ ప్రజలకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని ఆ ఉద్దేశంతోనే ఈ కల్వర్టు సిసి రోడ్డు పనులను పూర్తి చేశామని అన్నారు. ఉప్పల్ కారిడోర్ పనుల సమయంలో బోడుప్పల్ చిలుక నగర్ కు వెళ్లే ప్రజలకు ఈ కల్వర్టు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలకృష్ణ గౌడ్, బంటి గౌడ్, శ్యామ్, ఆజాద్, శ్రీనివాస్ రెడ్డి, అజ్మత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అతిశేష్ రాథోడ్, విశాతట్ ఎన్క్లేవ్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, గోపాల్ రావు, హనుమంతు రావు, దామోదర్, శ్రీనివాస్ రెడ్డి, మొదలగువారు పాల్గొన్నారు

# 99 రోజుల కార్యాచరణ - ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

### -వాణిజ్య సంస్థలకు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి
### -సీనియర్ సిటిజన్ డే కేర్ సమ్యసలు వెంటనే పరిష్కారం
### - రామంతాపూర్ చెరువులో లార్వా నివారణకు చర్యలు
### - ఎంఎంసీ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి



**ఉప్పల్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** వాణిజ్య సంస్థలు తప్పనిసరిగా ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ వినయ్ కృష్ణా రెడ్డి స్పష్టం చేశారు. 99 రోజుల కార్యాచరణ– ప్రజా పాలన –ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం రోజున హబ్సీగూడలోని స్నేహ నగర్ పార్క్ స్నేహ నగర్ స్ట్రీట్ నెం. 8, రామంతాపూర్ చిన్న చెరువును అధికారులు, సిబ్బందితో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా స్నేహ నగర్ పార్కులో సీనియర్ సిటిజన్లతో కమీషనర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్లు పార్క్ నిర్వహణ నిధులు పెంచాలని, అలాగే అవి సమయానికి విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పార్క్‌లో పెండింగ్‌లో ఉన్న జిమ్ రిపేర్, వాకింగ్ ట్రాక్‌లు ఓపెన్ ఏరియాలు మెరుగుపరచచాలని కోరారు. అలాగే సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ను సందర్శించారు. డే కేర్ లో గదులకు సంబంధించిన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ ప్రదేశాన్ని శుభ్రంగా, ఉపయోగకరంగా ఉండేలా చేయాలని సూచించారు. అంతేకాకుండా స్నేహ నగర్ లో స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశమయ్యారు. సభ్యులను ఒక గ్రూపు నుంచి మరో గ్రూపుకు ట్రాన్స్‌ఫర్ డిలీషన్ ప్రక్రియపై చర్చించారు. నిబంధనల ప్రకారం కొత్త గ్రూపుల్లో సభ్యులను చేర్చే విధానంపై మార్గదర్శకాలు అందించారు. సాఫీగా సభ్యుల ట్రాన్స్ ఫర్ జరిగేలా ప్రక్రియను సరళీకరించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అలాగే హబ్సిగూడ స్ట్రీట్ నం. 08 కమిషనర్ కమర్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్‌లో ట్రేడ్ లైసెన్సులను పరిశీలించారు. మున్సిపల్ నిబంధనలు మరియు లైసెన్సింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని పరిశీలించారు. ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే అన్ని రికార్డులు సరైన విధంగా నిర్వహించాలని వ్యాపారులకు సూచించారు. రామంతాపూర్ చిన్న చెరువులో లార్వాను పరిశీలించారు. లార్వా నియంత్రణ కోసం గాంబూసియా చేపలు మరియు ఆయిల్ బాల్స్ వినియోగం వంటి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. చెరువు పరిశుభ్రత కొరకు చర్యలు తీసుకోవాలని సూచించారుఈ పర్యటనలో ఎం ఎం సి కమిషనర్ వినయ్ క్రిష్ణా రెడ్డి తో పాటు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ శైలజ పారిశుధ్య సిబ్బంది, ఎంటమాలజి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల హామీ నెరవేర్చిన కౌన్సిలర్ ప్రభాకర్ యాదవ్ ఆడపిల్లలకు రూ.5,000 చొప్పున సహాయం

### -యెన్కెపల్లి 9వ వార్డులో సుకన్య సమృద్ధి పథకం చెక్కుల పంపిణీ





**మొయినాబాద్: ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)**మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి 9వ వార్డులో కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని అమలు చేస్తూ ఆడపిల్లలకు ఆర్థిక సహాయం అందజేశారు. పుట్టిన ప్రతి ఆడపిల్లకు సుకన్య సమృద్ధి పథకం కింద రూ.5,000 చొప్పున జమ చేస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ చెక్కులను పంపిణీ చేశారు. యెన్కెపల్లి అనుబంధ గ్రామం జీవాన్ గూడకు చెందిన హనుమసాని మౌనిక--రాఘవేందర్ యాదవ్ దంపతులకు జన్మించిన కవల ఆడపిల్లలకు ఒక్కొక్కరికి రూ. 5,000 చొప్పున మొత్తం రూ. 10,000 చెక్కులను అందజేశారు. అదేవిధంగా చేవెళ్ల ప్రవీణ్ శ్రీవాణి దంపతుల చిన్నారికి కూడా రూ. 5,000 చెక్కును అందించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ, “ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి ఆడపిల్లకు అండగా నిలబడటం నా బాధ్యత. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తాను” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెంద్యాల రఘు, న్యాలటి వెంకటేష్, మంగలి బాలరాజ్, రాఘవేందర్ యాదవ్, పోతురాజు చందు, హరి బాబు, మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఆడపిల్లల భవిష్యత్తుకు ఇది మంచి ప్రోత్సాహమని పేర్కొన్నారు.

## సిసి రోడ్,ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


### గుడి తండాలో సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**కొత్తూర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీలో రెడ్డిపాలెం కమాన్ నుండి అక్కివేణి గూడ వరకు సిసి రోడ్డు పనులను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. మల్లాపూర్ లో లబ్ధిదారులు స్వర్ణలత ధరణి కుమార్ నూతన ఇందిరమ్మ గృహప్రవేశానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరై ప్రారంభించారు. అలాగే మల్లాపూర్ తాండ పరిధిలోని గుడి తండాలో సేవాలాల్ మహారాజ్ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి, సర్పంచ్ లు దయానంద్ గుప్తా, బోకుల శ్రీరాములు, మీనాక్షి దశరథ్ నాయక్, మాజీ సర్పంచులు చిర్ర సాయిలు, రాందాస్ నాయక్, ఉప సర్పంచ్ స్వరూప, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్ శివ రెడ్డి, చెన్నారెడ్డి, బల్వంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, వార్డ్ సభ్యులు వరుణ్ గౌడ్, కిషోర్ గౌడ్, చిర్ర ప్రశాంత్, సురేందర్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దు గౌడ్, దయ్యాల శ్రీను, నాయకులు దయ్యాల మల్లేష్, లక్ష్మణ్ నాయక్, విశాల్, కుమ్మరి యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తండా పెద్దలు, తదితరులు భారీగా పాల్గొన్నారు.



# గ్రామాలలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పరిష్కరిస్తాం

**-కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం..**
**-రైతాంగానికి,ప్రజలకు 24గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తాం..**
**-కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



**తలకొండపల్లి ఏప్రిల్ 21(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో రైతులకు,గృహ వినియోగదారులకు నాణ్యమైన,అంతరాయం లేని నిరంతర 24గంటల విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.వేసవి కాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన 33/11కెవి విద్యుత్ ఉప కేంద్రంలో రూ. 2. 50కోట్లతో ఎర్పాటు చేసిన 5మెగా ఓల్టేజ్ ఏంపియర్ పవర్ ట్రాన్స్ఫార్మర్,33కేవి బ్రేకర్,11కేవి బ్రేకర్‌ను నాయకులతో కలిసి కల్వకుర్తి కసిరెడ్డి నారాయణరెడ్డి మంగళవారం స్వీచ్ అన్ చేసి ప్రారంబించారు.వేసవి కాలంలో అధిక విద్యుత్ వాడటం వల్ల విద్యుత్ సమస్య తలెత్తుతున్నాయని ఆ సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి విద్యుత్ సమస్యల తలెత్తకుండా చేస్తుందని వారు పేర్కొన్నారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గి వోల్టేజ్ ప్రొఫైల్ ఇంప్రూవ్ అవుతుందని వారు పేర్కొన్నారు.రైతులకు గృహ,వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందజేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని వారు కొనియాడారు.చంద్రధన 33/11ఉప కేంద్రం పరిధిలో గల గ్రామాలలో ఓవర్‌లోడ్ సమస్యలను నివారించడానికి 5మెగా ఓల్టేజ్ ఏంపియర్ పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను ఎర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోల్యుషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్,ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్,చంద్రధన గ్రామ సర్పంచ్ సొల్లు రంగమ్మ,ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి,ఏఎంసీ డైరెక్టర్లు చెర్ల వెంకట్ రెడ్డి,అజీమ్,మాజీ సర్పంచ్‌లు భక్కికుమార్,పయ్యావుల రమేష్ యాదవ్,నాయకులు రాజేందర్ రెడ్డి,రాములు,రవీందర్ యాదవ్,సొల్లు సుధాకర్ చిత్రరంజన్ దాస్,అజీజ్,కిట్టు విద్యుత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జనగణనను పకడ్బందీగా నిర్వహించాలి

**- ఆర్డీవో పార్థసింహారెడ్డి**



**చేవెళ్ల ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** రాబోయే 2027 జనగణనను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి సూచించారు. మండల కేంద్రంలో హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ (హెచ్ఎల్ఓ--2027) జనగణనకు సంబంధించి ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు మూడు రోజులపాటు నిర్వహించిన మొదటి విడత శిక్షణ మంగళవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి చేవెళ్ల ఆర్డిఓ పార్థసింహారెడ్డి, తహసిల్దార్ కృష్ణయ్య, మండల విద్యాధికారి పురం దాస్ పాల్గొని శిక్షణార్థులకు పలు విలువైన సూచనలను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రతి వివరాన్ని ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. జనగణన విజయవంతానికి ఈ శిక్షణ కీలకమని పేర్కొన్నారు. ఫీల్డ్ ట్రైనర్లుగా పాపగారి ఆశీర్వాదం, ఆర్. అక్షయ్ కుమార్ శిక్షణ అందించారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతంగా పూర్తి చేశారు.

# కెసిఆర్, గులాబీ జెండా పేదలకు అండ

**- హైడ్రాతో ఎంతో మంది పేద ప్రజలు రోడ్డున పడ్డారు**
**--కాటేదాన్ డివిజన్ బీహార్ హాస్పిటల్ అధ్యక్షుడు వెంకటేష్**
**- కాటేదాన్ లో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** కెసిఆర్, గులాబీ జెండా పేదలకు అండ అని కాటేదాన్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. సోమవారం జగిత్యాల లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే హైడ్రాను ఎత్తి పడేస్తామని చెప్పడంతో దానిని స్వాగతిస్తూ మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ లో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి ఆదేశాలతో జిహెచ్ఎంసి కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్, మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం పరివాహక ప్రాంతంలో మూసి సుందరీకరణ డ్రామాతో పేదల ఇళ్లను హైడ్రా కూల్చివేతల పై నిరంతర పోరాటం సాగించిన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి తనదైన శైలిలో ప్రజా పక్షాన నిలిచి పోరాడడం జరిగిందన్నారు. వారి పోరాట పటిమకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సబితా ఇంద్రా రెడ్డి, హరీష్ రావు అనేక దఫాలుగా పర్యటించి మూసీ పరివాహక ప్రాంతము లో పేదల ఇళ్లను కూల్చివేసే హైడ్రా ను అడ్డుకున్న తీరు హర్షణీయం అని కొనియాడారు. ఈ సందర్భంగా ఇదే విషయంపై జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హైడ్రా పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ... బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే మొదటి సంతకంతోనే హైడ్రాని ఎత్తి అవతల పడేస్తం. పేదల ఇండ్లు కూల్చాడేనా హైడ్రా పని, మేము అధికారంలోకి ఉన్నప్పుడు 3. 5 లక్షల పేదల కుటుంబాలకు పట్టాలు ఇచ్చాం, ఇప్పుడేమో కనీసం పిల్లల పుస్తకాలు కూడా తీసుకోనివ్వకుండా ఇండ్లు కూలుస్తున్నారు. భూములు కబ్జా చేయడానికి మూసీ నది దగ్గరున్న పేదలంటి మీద కునుకు లేకుండా చేస్తున్నారు.. హైడ్రా అంటే పేదల కొంపలను కూల్చుడేనా,రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమే.. వచ్చిన మొదటి రోజే హైడ్రాను ఎత్తి అవతల పడేస్తాం,మూసీ పేరుతో 15 వేల పేదల ఇండ్లు కూలగొడతారా,ఇదంతా భూములు కబ్జా పెట్టిరియల్ ఎస్టేట్ దందా, దోపిడీ కోసమే అని కెసిఆర్ అన్నారని అని వెంకటేష్ తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడు పేదల పక్షాన్ని ఉండి పేదల అభివృద్ధి సంక్షేమంగా పనిచేయడం జరిగిందన్నారు. హైడ్రా పోవాలంటే అందరూ బిఆర్ఎస్ కు మద్దతు తెలిపారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేష్, మైలార్దేవుపల్లి డివిజన్ అధ్యక్షులు గుమ్మడి కుమార్ , రమేష్ ముదిరాజ్ , అక్కెం రాఘవేందర్ యాదవ్ , రాజేష్ యాదవ్ , సరిత మహేష్ , తిరుపతి రెడ్డి , యాదయ్య , కొంపల్లి జగదీష్ , వెంకటరమణ , మైసిరెడ్డి , ఆపోర్రాజు , బాలరాజు యాదవ్ , సునీల్ , రాజ్ కుమార్ , అశోక్ కుమార్ , ఈర్లపల్లి ప్రవీణ్ , అనిల్ , సింహాచలం , నరేష్ యాదవ్ , మల్లేష్ , సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి , మహేందర్ , నరేష్ , చంద్రశేఖర్ రెడ్డి , ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


# కాంగ్రెస్ పార్టీ నాయకునికి ఎమ్మెల్యే పరామర్శ



**తలకొండపల్లి ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి);** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ మండల యూత్ మాజీ అధ్యక్షుడు భక్కి రాఘవేందర్ ఇటివల ప్రమాదానికి గురై కాళు ఫాక్చర్ కావడం జరిగింది. ప్రవేటు ఆసుపత్రిలో కాలు ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్న భక్కి రాఘవేందర్‌ను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకులతో కలిసి మంగళవారం పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోల్యుషన్ బోర్డు సభ్యులు ఠాగూర్ బాలాజీ సింగ్,ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు గుజ్జుల మహేష్,ఏఎంసీ డైరెక్టర్లు చెర్ల వెంకట్ రెడ్డి,అజీమ్,మాజీ సర్పంచ్‌లు భక్కి కుమార్,పయ్యావుల రమేష్ యాదవ్,నాయకులు రాజేందర్ రెడ్డి,రాములు,రవీందర్ యాదవ్,చిత్రరంజన్ దాస్,అజీజ్,కిట్టు,జనార్ధన్,సత్యయ్య,జంగయ్య,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# లబ్ధిదారులే నివసించాలి లేదంటే రద్దు.!

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి**
**సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**
**పూర్తయిన నిర్మాణ దశలో ఉన్న ఇండ్లను**
**లబ్దిదారులకు కేటాయించాలి**
**బి హెచ్‌కే ఇండ్లు పొందిన లబ్దిదారులు తప్పకుండ**
**నివసించాలి**
**డబుల్ బి హెచ్‌కే ఇండ్లలో నివసించని వారికి నోటిస్**
**ఇచ్చి రద్దు చేయండి.?**




**ఇబ్రహీంపట్నం 21ఏప్రిల్ ప్రజాజ్యోతి:** డబుల్ బి హెచ్‌కే ఇండ్లు పొందిన లబ్దిదారులు, కేటాయించిన ఇండ్లలో తప్పకుండా నివసించాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు. లేదంటే నోటీసులు ఇచ్చి రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఎంపిక చేసిన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి హౌసింగ్ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పూర్తి అయిన, నిర్మాణ దశలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించుటకు ఎంపిక చేసిన లబ్దిదారులకు కేటాయించాలని తెలిపారు. సంబంధిత ఆర్డీఓలు, డిప్యూటీ కమిషనర్లు ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎల్2 లిస్ట్ నుండి పేదవారిని ఎంపిక చేయాలని సూచించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పొందిన లబ్దిదారులు వాటిలో నివాసం ఉండని లబ్దిదారులందరు వెంటనే తమకు కేటాయించిన ఇండ్లలో నివసించాలని, ఏమైనా ఇబ్బందులు తెలియజేయాలని, లేని యెడల వారికి కేటాయించిన ఇండ్లను రద్దు (ఝఅషెవశ్రీ) చేసి కొత్త వారికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులందరూ పూర్తి బాధ్యతో పని చేసి నిర్దేశించిన లక్ష్యాన్ని సమన్వయంతో సమిష్టిగా పని చేసి గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కె. శ్రీనివాస్, జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ డి. చాంప్లా నాయక్, ఆర్డీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్

**మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి**
**అన్న ప్రసాద వితరణ చేసి మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి**
**గుడితాండలో 28వ సేవలాల్ మహారాజ్ వార్షికోత్సవం**



**కొత్తూర్ ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** బంజారాలలో జ్ఞానజ్యోతిని వెలిగించిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ తండాలో పూజారి పాండు నాయక్,భక్తుల ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్, మరియమ్మ యాడి 28వ వార్షికోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు మాజీ ఎంపీపీ పిన్నింటి మధుసూదన్ రెడ్డి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారని గుర్తు చేశారు. బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ, దేశమంతా సంచరిస్తూ, హితబోధ చేశారన్నారు. దేశమంతా ఛిన్నాభిన్నంగా ఉన్న బంజారా సమాజాన్ని సేవాలాల్ ఏకం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనాక్షి దశరథ్ నాయక్,మాజీ సర్పంచ్ లు రాందాస్ నాయక్,కాట్నరాజు,ఉప సర్పంచ్ రాములు గౌడ్,శంకర్ నాయక్,మాజీ ఎంపిటిసి మోడీ దర్శన్,నాయకులు జయేందర్ రెడ్డి,రాజు గౌడ్,పాపిరెడ్డి,మోహన్ నాయక్, దయ్యాల పాండు,లక్ష్మణ్ నాయక్,గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## వెల్జాల్‌లో చలివేంద్రం దగ్గర రాగి అంబలి పంపిణీ




**తలకొండపల్లి ఏప్రిల్21 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఏర్పాటు చేసిన చలివేంద్రం దగ్గర గ్రామానికి చెందిన తిరుమణి పాండే గౌడ్ మనవడు సాన్విత్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు మంగళవారం రాగి అంబలి పంపిణి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహర్తిని తీర్చడానికి పాకెట్ మనీ డబ్బులతో రాగి అంబలి పంపిణీ చేయడం పట్ల చిన్నారులను అభినందించారు. చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్‌బిఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా,అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారని తెలిపారు. గ్రామంలో గెలిచిన ఓడిన ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని రాఘవేందర్ గౌడ్‌ను ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సాయి కుమార్ గౌడ్,కుమ్మరి రవి,రాము,రాఘవేందర్,సాయిలు,పృథ్వి,తదితరులు పాల్గొన్నారు.

## బాక్స్ క్రికెట్ కోర్టును ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

### విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోనూ రాణించాలని సూచన



**బోయిన్ పల్లి, ఏప్రిల్ 21. (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళ వారం తిరుమలగిరిలోని సెయింట్ జోసెఫ్ హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ కోర్టును ఘనంగా ప్రారంభించారు. స్కూల్ యాజమాన్యం ఆహ్వానం మేరకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై కూడా సమాన శ్రద్ధ చూపించాలని సూచించారు. క్రీడలు విద్యార్థుల శారీరక , మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదల వంటి లక్షణాలు క్రీడల ద్వారా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ బాక్స్ క్రికెట్ కోర్టును సద్వినియోగం చేసుకుని మంచి క్రీడాకారులుగా ఎదగాలని ఆకాంక్షిం చారు. విద్యతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరిస్తే భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానా లకు చేరుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన స్కూల్ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందిం చేం దుకు తీసుకున్న ఈ చర్య ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్కూల్ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వెల్జాల్ వేదాద్రి ఆలయ అభివృద్ధికై అధికారుల పరిశీలన



**తలకొండపల్లి ఏప్రిల్21 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ఎత్తైన కొండలపై వెలసిన శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి కోసం టూరిజం శాఖ నుండి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో ఇటీవల రూ. 3 కోట్ల రూపాయలు మంజూరు చేయబడింది. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆదేశాల మేరకు వేదాద్రి ఆలయ అభివృద్ధి కోసం అవసరమైన స్థలాన్ని టూరిజం శాఖ డీఈ హనుమంత్ రెడ్డి,ఏఈ నితీష్,ఆర్కిటెక్చర్ గణేష్‌లు ఆలయ ధర్మకర్త జి శ్రీనివాసమూర్తితో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ఆలయ అభివృద్ధి కోసం తదితర సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి,మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ. అంజయ్య గౌడ్,మాజీ ఉప సర్పంచ్‌లు బి. నర్సింలు,అజీజ్,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ నాయకులు పి. అశోక్ బాబు,శ్రీనివాస్ గౌడ్,వద్దే రాజు,చంద్రశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అవాకలు చవాకులు పేలితే సహించేది లేదు.!

### టిఆర్ఎస్ నాయకులకు తగు రీతిలో బుద్ధి చెప్తాం.!
### మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతిపై చర్చకు తాము సిద్ధం మీరు సిద్ధమా.?
### నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేతలు.!



**ఇబ్రహీంపట్నం 21 ఏప్రిల్ ప్రజాజ్యోతి:** స్థానిక ఎమ్మెల్యే రంగారెడ్డి పై అవాకుల చివాకులు పేలితే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ నేతలు హెచ్చరించారు. మంగళవారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలోని ప్రజా భవన్ లో ఏఎంసి చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశానికి హాజరైన, ఇబ్రహీంపట్నం మాజీ జెడ్పిటిసి భూపతిగల్ల మహిపాల్, మున్సిపాలిటీ కౌన్సిలర్లు నీళ్ల భానుగౌడ్, ఇందూరి శ్రీనివాస్, రాందాస్ నాయక్, మంచాల పిఏసిఎస్ మాజీ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డిలు మాట్లాడుతూ... టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే తనయుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అనవసరమైన ఆరోపణలు చేసి ఆయన ప్రతిష్టకు భంగం కలిగేలా వ్యవహరిస్తే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. గత 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో చేసిన అవినీతిని కప్పిపుచ్చుకునేందుకు రోజుకు ఒక డ్రామా చేస్తున్నారని, ప్రజలలో ఆదరణ కోల్పోవడం, ప్రజలు పట్టించుకునే పరిస్థితిలో లేకపోవడంతో రోజుకు ఒక రీతిలో వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. మాజీ ఎమ్మెల్యే చేసిన అవినీతిపై చర్చకు తాము సిద్దామని, దీనికి మీరు సిద్ధమేనా అని కాంగ్రెస్ పార్టీ నాయకులు సూటిగా ప్రశ్నించారు. కార్యకర్తలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం దురుసుగా ప్రవర్తించడం సరైన పద్ధతి కాదని, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించే విధంగా వ్యవహరించాలని సూచించారు. ఎమ్మెల్యే పై అవాకులు చివాకులు పేలితే ఇకనుంచి తాము కూడా అదే రీతిలో తగిన బుద్ధి చెప్పడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రమాకాంత్ రెడ్డి, రామ్ రెడ్డి, ఏ భరత్ రెడ్డి, ఏ రాజు, బందే రాజశేఖర్ రెడ్డి, దారు రాఘవేందర్, మహమ్మద్ గౌస్, సుధాకర్, మహేందర్, పలు మండలాల అధ్యక్ష కార్యదర్శులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా యెన్కెపల్లి మైసమ్మ తల్లి అమ్మవారి బోనాలు

### గ్రామమంతా పండుగ వాతావరణంలో మైసమ్మ అమ్మవారి బోనాలు
### సంప్రదాయాలు, సంస్కృతి ప్రతిబింబంగా యెన్కెపల్లి బోనాలు
### భక్తుల రద్దీతో కిటకిటలాడిన మైసమ్మ తల్లి ఆలయం
### పావని బోనం విన్యాసాలతో ఆకట్టుకున్న వేడుకలు





**మొయినాబాద్: ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో మైసమ్మ తల్లి బోనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం, సోమవారం రెండు రోజుల పాటు జరిగిన ఈ బోనాల జాతరలో గ్రామమంతా పండుగ వాతావరణం నెలకొంది. రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ వేడుకలకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి తలపై బోనాలు మోసుకుంటూ ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పులు, బజాలు, కోలాటాలతో గ్రామం మారుమోగింది. పావని బోనం విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి భక్తులను



అలరించాయి. చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ ఉత్సాహంగా పాల్గొని పండుగను మరింత రంజుగా మార్చారు. యెన్కెపల్లి 9వ వార్డ్ కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్, 11వ వార్డ్ కౌన్సిలర్ మధ్యపాగు మహేష్ ఆధ్వర్యంలో గ్రామస్తుల సమక్షంలో బోనాలు ఘనంగా నిర్వహించారు. వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజల సుఖశాంతులు కోరుకున్నారు. గ్రామ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నిర్వాహకులు తాగునీరు, భద్రత వంటి సదుపాయాలను సమకూర్చారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మొత్తంగా యెన్కెపల్లి మైసమ్మ తల్లి బోనాలు గ్రామ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచాయి. ఈ వేడుకలను ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు, నిర్వాహకులపై ప్రజలు ప్రశంసలు కురిపించారు.

# అనారోగ్య చికిత్స కోసం "ఎల్ఓసి" చెక్ అందజేసిన ఎమ్మెల్యే తలసాని

### - ఎమ్మెల్యే తలసానికి కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు
### - ఆర్థిక సహాయంలో చొరవచూపిన డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి



**సనత్ నగర్,ఏప్రిల్21(ప్రజాజ్యోతి):** అనారోగ్య చికిత్స నిమిత్తం అనారోగ్య బాధితునికి లక్షా యాభై వేల రూపాయల ఎల్ఓసి చెక్ ను ఎమ్మెల్యే తలసాని అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం సనత్ నగర్ డివిజన్ , అల్లాదీన్ కోఠి మాజీ అధ్యక్షుడు షేక్ రఫీక్ సోదరుడు సలీమ్ గత కొన్ని రోజుల నుండి అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు. ఇదే విషయమై స్థానిక డివిజన్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి దృష్టికి తీసుకుకొని వెళ్లారు. కాగా కొలన్ బాల్ రెడ్డి చొరవతో సనత్ నగర్ నియోజకవర్గం మాజీ మంత్రి , ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలసి సలీం అనారోగ్య సమస్య ,ఆర్థిక పరిస్థితి గురుంచి తెలిపారు. సలీం అనారోగ్య సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ సలీం అనారోగ్య చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయంగా సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా లక్షా యాభై వేల రూపాయల ఎల్ఓసి నిధులు మంజూరు అయ్యేలా చూసారు. అట్టి చెక్ ను సలీం సోదరుడు షేక్ రఫీక్ కు మంగళవారం అందజేశారు. సకాలంలో అనారోగ్య చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని సమకూర్చిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ సనత్ నగర్ డివిజన్ అధ్యక్షులు కోలన్ బాల్ రెడ్డి, అల్లాదీన్ కోటి అధ్యక్షులు కరీం లాల, వసీం లు ఉన్నారు.

# జనాభా గణన దేశాభివృద్ధికి మహత్తరమైన ప్రక్రియ

సెన్సస్ ఫీల్డ్ ట్రైనర్ డాక్టర్ వరకాల పరమేష్

శిక్షణ.. జనాభా గణన విజయానికి పునాది

శిక్షణార్థుల చేత జనాభా గణన ప్రతిజ్ఞ

శిక్షణతో సమర్థవంతమైన బాధ్యతల నిర్వహణ

పుడమి హైస్కూల్లో మూడు రోజులు శిక్షణ కార్యక్రమం



**యాచారం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** సమగ్రమైన శిక్షణతో ఎన్యుమరేటర్లు సూపర్వైజర్లు సమర్థవంతమైన బాధ్యతలు నిర్వర్తించగలుగుతారని సెన్సస్ ఫీల్డ్ ట్రైనర్ డాక్టర్ వరకాల పరమేష్ తెలిపారు. ఎన్యూమరేటర్స్, సూపర్వైజర్ల శిక్షణ కార్యక్రమం మండల కేంద్రంలోని పుడమి పాఠశాలలో మూడు రోజులు నిర్వహించారు. పరమేష్ మాట్లాడుతూ..రాష్ట్రం ఏర్పడ్డాక మొదటిసారిగా 2027 జనాభా గణన దేశాభివృద్ధికి మహత్తరమైన ప్రక్రియ అని అన్నారు. జనాభా గణనలో ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు ముఖ్యపాత్ర పోషించనున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో శిక్షణ ప్రాధాన్యతను సంతరించుకుందన్నారు. అవసరమైన జ్ఞానం, నైపుణ్యాలు అందించడమే శిక్షణ ప్రధాన ఉద్దేశం అన్నారు. ప్రజలతో ఎలా మాట్లాడాలి, వారి నుండి సరైన సమాచారం ఎలా సేకరించాలి వంటి విషయాల్లో మార్గదర్శకాలు ఇవ్వబడ్డాయన్నారు. ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరించే బాధ్యతను నిర్వర్తిస్తారని అందుకే వారికి కమ్యూనికేషన్ స్కిల్స్, సహనం, బాధ్యత భావం అవసరమన్నారు సూపర్వైజర్లు ఈ ప్రక్రియను పర్యవేక్షించి, సిబ్బంది పనిని సమర్థంగా నిర్వహించేలా చూస్తారన్నారు. కార్యక్రమంలో మండల స్టాటిస్టికల్ ఆఫీసర్ కవిత, సందీప్ టెక్నికల్ అసిస్టెంట్ శిక్షణార్థుల చేత జనాభా గణన ప్రతిజ్ఞ చేయించారు. ట్రైనర్ సోలోమాన్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# చంద్రనగర్ కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**రూ.10 లక్షలతో బాక్స్ డ్రెయిన్, రోడ్డు జంక్షన్ పనుల తనిఖీ -**

**- ప్రజా సమస్యలపై మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ హామీ**




**అల్వాల్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి )**అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 190వ డివిజన్ పరిధిలోని చంద్రనగర్ కాలనీలో అభివృద్ధి కార్యక్రమాలకు కొత్త ఊపొచ్చింది. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించి, ప్రాంతంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. రూ. 10 లక్షల వ్యయంతో నిర్మించిన బాక్స్ డ్రెయిన్ సీసీ స్లాబ్ పనులు, రోడ్డు జంక్షన్ అభివృద్ధి కార్యక్రమాలను ఆయన సమగ్రంగా తనిఖీ చేశారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు ఉపయోగకరంగా ఉండే విధంగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అనంతరం స్థానికులతో కలిసి పాదయాత్ర నిర్వహించిన రాజ్ జితేందర్ నాథ్, కాలనీలోని పలు వీధులను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ముఖ్యంగా రోడ్డు విస్తరణ అవసరం, ప్యాచ్‌వర్క్ మరమ్మతులు, కొత్త డ్రెయిన్ నిర్మాణం వంటి సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల అభ్యర్థనలకు స్పందించిన ఆయన, అవసరమైన అనుమతులు త్వరితగతిన తీసుకువచ్చి, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వీఏ సభ్యులు కె. యాదవిరి, నాయుడు, శేషారెడ్డి, అంజయ్య, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, రామలింగారెడ్డి, పాషా, సుజాత తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు సురేందర్ రెడ్డి, శ్రీశైలం, యాదవ్, లడ్డూ రెడ్డి, సర్వేష్ యాదవ్, డి స్వామి, సంపత్ యాదవ్, కొండల్ రెడ్డి, సందీప్ రెడ్డి, సురేందర్, నవీన్, దేవా, వెంకటేష్ తదితరులు హాజరయ్యారు. స్థానికులు ఈ అభివృద్ధి కార్యక్రమాలను స్వాగతిస్తూ, త్వరగా పూర్తి చేయాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.

# లింగంపల్లి గ్రామములో నాభి శిల ప్రతిష్ఠాపన మహోత్సవం

**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి గ్రామంలో నాబి శిల (బొడ్డురాయి) దేవత ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని ఈ నెల 24, 25, 26 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు శేరిలింగంపల్లి గ్రామ కమిటీ ప్రకటించింది. గ్రామ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా భావిస్తున్న ఈ మహోత్సవం సంప్రదాయాలు, ఐక్యత, భక్తి భావాలను ప్రతిబింబించేలా నిర్వహించబడుతుందని తెలిపారు. కార్యక్రమాల వివరాల ప్రకారం,ఏప్రిల్ 24 శుక్రవారం ఉదయం 10:05 గంటలకు గణపతి పూజ, పుణ్యాహవచనం, రుద్రహోమం, మంటపారాధన, బ్రాహ్మణ సేవలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం 4:00 గంటలకు మంటప దేవత ఆహ్వానం, ప్రతిష్ఠా హోమం జరుగుతుంది. సాయంత్రం 7:00 గంటలకు జలాధివాసం, శయనాధివాసం, పుష్పాధివాసం, ధాన్యాధివాసం, ఫలాధివాసం నిర్వహించబడతాయి. రాత్రి 9:05 గంటలకు అఖండ సేవ కొనసాగుతుంది. ఏప్రిల్ 25 శనివారం ఉదయం 7:05 గంటలకు దేవతామూర్తుల ఉత్థాపన స్నానం, శైల లేపనం జరుగుతుంది. ఉదయం 8:00 గంటలకు యంత్ర స్థాపన, మూర్తి స్థాపన ప్రధాన కార్యక్రమంగా నిర్వహించబడుతుంది. ఉదయం 10:00 గంటలకు ఐదు వాస్తు హోమాలు, ఉదయం 11:10 గంటలకు బలి హరణ జరుగుతాయి. మధ్యాహ్నం 12:00 గంటలకు అభిషేకం, అలంకరణ అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం 4:00 గంటలకు గడప కడతలు, ఊరేగింపు, పోతరాజు, నరసింహ ఎడ్లు, పంబల్లు, బ్రాహ్మణ సేవలతో గ్రామ ప్రదక్షిణ నిర్వహించబడుతుంది. ఏప్రిల్ 26 ఆదివారం ఉదయం 9:05 గంటలకు గ్రామ బోనాలు, పోతరాజులు, డప్పు వాయిద్యాలతో ఉత్సవాలు జరుగుతాయి. మధ్యాహ్నం 12:00 గంటలకు బోనాల దేవతల కుంభం, ఊరంతా రంగం కార్యక్రమాలు నిర్వహించబడతాయి. ఈ మూడు రోజుల పాటు గ్రామంలో మాంసాహారం, మద్యం పూర్తిగా నిషేధించబడినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామంలోని పెద్దలు,యువత,మహిళలు పరిసర ప్రాంతాల భక్తులు కుటుంబ సమేతంగా పాల్గొని ఈ మహోత్సవాన్ని ఘన విజయవంతం చేయాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. ప్రజల భాగస్వామ్యంతో ఈ వేడుక మరింత వైభవంగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిష్ఠాపన కార్యక్రమం టీ. కృష్ణ, టీ. రేణుక చేతుల మీదుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు రవి యాదవ్, ప్రధానకార్యదర్శి దేవులపల్లి శ్రీనివాస్ గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తలకొండపల్లి ఏప్రిల్21 (ప్రజాజ్యోతి);** తలకొండపల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యకర్త ఇస్లావత్ సిద్దు నాయక్ యొక్క తండ్రి ఇస్లావత్ శంకర్ నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ పరమపదించారు. బిజెపి పార్టీ తల్లోజు ఆచారి పిలుపు మేరకు విషయం తెలుసుకున్న బిజేవైఎమ్ రాష్ట్ర నాయకులు నీలకంఠం పాండు మంగళవారం బిజెపి నాయకులతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. వారికి తక్షణ సహాయంగా రూ. 5వేల రూపాయలు బాధిత కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజేవైఎమ్ అసెంబ్లీ కన్వీనర్ పద్మ అనిల్,కుమార్,ఈసారి శ్రీకాంత్,బాలకృష్ణ,రాహుల్,విజయ్,తరణ్ తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు వాటర్ క్యాన్లు,మజ్జిగ పంపిణీ



**తలకొండపల్లి ఏప్రిల్21 (ప్రజాజ్యోతి);** ఉపాధి హామీ కూలీలు వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్ అన్నారు. మంగళవారం ఉపాధి హామీ కూలీలు వేసవి కాలంలో ఎండ తీవ్రతతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు,సౌకర్యాలను కల్పించడంలో భాగంగా వాటర్ క్యాన్లు మజ్జిగ ప్యాకెట్లు,ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ...వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో ఉపాధి కూలీలు తప్పనిసరిగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో పని చేసే సమయంలో తరచూ నీరు తాగడం,తలపై గుడ్డ లేదా టోపీ ధరించడం,మధ్య మధ్యలో విశ్రాంతి తీసుకోవడం,అవసరమైనప్పుడు ఓఆర్ఎస్ ద్రావణం తీసుకోవడం ద్వారా నీరసం,అలసట వంటి సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కటికల శేఖర్ యాదవ్,ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్,వార్డు సభ్యులు పోతుగంటి కుమార్,ఇట్టామోని వెంకటేష్,తిరుమని రవి,పద్మ విఠల్,ఫీల్డ్ ఆఫీసర్ చంద్రయ్య,మహిళ కూలీలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో నకిలీ ఫుడ్ సేఫ్టీ అధికారుల అరెస్ట్

**హోటళ్లు, స్వీట్ షాపులపై దాడుల పేరుతో బెదిరింపులు --**

**ఫిర్యాదుతో బయటపడిన మోసం**



**అల్వల్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి )**అల్వాల్‌లో సంచలనం రేపిన ఘటన బయటపడింది. ఫుడ్ సేఫ్టీ అధికారులమంటూ హోటళ్లు, స్వీట్ షాపులపై దాడులు చేస్తూ వ్యాపారులను బెదిరిస్తున్న ఇద్దరు నకిలీ వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారులుగా నటిస్తూ, నకిలీ ఐడీ కార్డులు మరియు విజిటింగ్ కార్డులతో నగరంలోని పలు హోటళ్లు, స్వీట్ షాపులపై ఈ ఇద్దరు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు నటించారు. లోపాలు ఉన్నాయంటూ యజమానులను భయపెట్టి డబ్బులు వసూలు చేయాలని ప్రయత్నించినట్లు తెలుస్తోంది. అయితే, వారి ప్రవర్తనపై అనుమానం వచ్చిన బాధితులు వెంటనే అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో అప్రమత్తమైన జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా చర్యలు తీసుకుని, ఆ ఇద్దరిని పట్టుకొని అల్వాల్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు వారి వద్ద నుంచి నకిలీ ఐడీ కార్డులు, విజిటింగ్ కార్డులు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇటువంటి నకిలీ అధికారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అధికారులు వ్యాపారులకు సూచిస్తున్నారు.

## మైసమ్మ తల్లి భక్తులకు చలివేంద్రం ఏర్పాటు చేసి దాహం తీర్చిన అల్లం డాక్టర్ సాయి కిరణ్ గౌడ్

### - యెన్కెపల్లి లో మైసమ్మ తల్లి బోనాలు ఘనంగా నిర్వహణ భక్తులతో కళకళలాడిన గ్రామం



**మొయినాబాద్: ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో మైసమ్మ తల్లి బోనాల పండుగ భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా గ్రామానికి సమీప ప్రాంతాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎండ తీవ్రత అధికంగా ఉండటంతో భక్తులు ఇబ్బందులు పడకుండా అల్లం డాక్టర్ సాయి కిరణ్ గౌడ్ చలివేంద్రం ఏర్పాటు చేసి తాగునీరు, మజ్జిగను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం భక్తుల నుంచి విశేష ప్రశంసలు అందుకుంది. దాహంతో అలమటిస్తున్న భక్తులకు చల్లని నీరు అందించి ఆయన సేవాభావాన్ని చాటుకున్నారు. పండుగ సందర్భంగా మహిళలు సంప్రదాయ వేషధారణలో బోనాలు ఎత్తుకొని ఊరేగింపులో పాల్గొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. డప్పులు, బాండ్లు, సంప్రదాయ నృత్యాలతో గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది. స్థానిక ప్ర జాప్రతినిధులు, యువకులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఏర్పాట్లను సమర్థ వంతంగా నిర్వహించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తాగునీరు, భద్రత వంటి అవసరమైన సౌకర్యాలను కల్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## నేడు ఈ గ్రామాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం



**యాచారం, ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి):** విద్యుత్ మరమ్మతుల కారణంగా నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని మంగళవారం విద్యుత్ అధికారులు తెలిపారు. 33 కెవి యాచారం సబ్స్టేషన్, 33 కెవి నందివనపర్తి, 33 కెవి చింతుళ్ళ , 33 కెవి మేడిపల్లి, 33 కెవి తాడిపర్తి పరిధిలో ఉన్న 11 కెవి ఫీడర్లలో విద్యుత్ మరమత్తుల కారణంగా నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు.. ఫీడర్ పరిధిలో ఉన్న యాచారం, గాండ్లగూడ, మొండిగౌరెల్లి, చౌదర్పల్లి, తాడిపర్తి, నక్కర్త, నానక్ నగర్, మేడిపల్లి, కురుమిద్ద, నందివనపర్తి, చింతుళ్ళ, నజ్దిక్ సింగారం, అయ్యవారిగూడ గ్రామాలకు, వ్యవసాయ పొలాలకు పౌల్ట్రీఫారాలకు రేపు సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు నిలిపివేయని ఉన్నట్లు చెప్పారు. ఇందుకు వినియోగదారులంతా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## పథకాల కోసం ఫార్మర్ ఐడీ కీలకం!

### - రైతులు ఫార్మర్ ఐడీ నమోదు చేసుకోండి
### - చేవెళ్ల డివిజన్‌లో ఇంకా సగానికి పైగా పెండింగ్
### - చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి

**చేవెళ్ల ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** రైతులకు ప్రభుత్వ పథకాల లబ్ధి సకాలంలో అందించేందుకు ఫార్మర్ ఐడీ నమోదు అత్యంత కీలకమని చేవెళ్ల ఆర్డీఓ పార్థసింహారెడ్డి పేర్కొన్నారు. అగ్రిస్టాక్ కార్యక్రమంలో భాగంగా రైతులందరూ తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. డివిజన్‌లో మొత్తం 1,02,603 మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు కేవలం 49,602 మంది (48 శాతం) మాత్రమే నమోదు చేసుకున్నారు. ఇంకా 53,001 మంది (52 శాతం)రైతులు నమోదు చేయాల్సి ఉంది. ఫార్మర్ ఐడీ లేకపోతే ప్రభుత్వ పథకాల లబ్ధి పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. ఫార్మర్ ఐడీ ద్వారా భూమి, పంట వివరాలు ఒకే వేదికపై అందుబాటులోకి రావడంతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల సబ్సిడీలు, పంట భీమా వంటి సేవలు వేగంగా అందుతాయని తెలిపారు. భవిష్యత్తులో పంట రుణాలు ధాన్యం కొనుగోలు వంటి సేవలు ఈ ఐడి ఆధారంగా జరుగుతాయని రైతు సోదరులు ఆధార్ కార్డు, భూమి పత్రాలు, ఆధార్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌తో సమీప వ్యవసాయాధికారి (ఏఈఓ) లేదా మీ సేవ కేంద్రంలో వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు.

## సనాతన ధర్మానికి ధ్రువతార ఆది శంకరాచార్యులు -- మంత్రి శ్రీధర్ బాబు

### - జెన్-జీ యువతకు అద్వైత సందేశం
### - ఘనంగా ప్రారంభమైన శంకరాచార్య వైభవం రథయాత్ర
### - ఆది శంకరాచార్య వైభవం రథయాత్రను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు శ్రీ గణేష్, శంకరయ్యలు







**బోయినపల్లి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** సనాతన ధర్మ పరిరక్షణకు భారతీయ తత్త్వశాస్త్ర వినీలాకాశంలో ధ్రువతారలా ప్రకాశించిన మహానుభావుడు ఆది శంకరాచార్యులు అని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. సనాతన ధర్మం విపత్కర పరిస్థితుల్లో పడినప్పుడల్లా దానిని రక్షించేందుకు మహానుభావులు అవతరించడం చారిత్రక సత్యమని, అలాంటి కారణజన్ములలో ఆది శంకరాచార్యులు ప్రముఖులని తెలిపారు. ఆదిశంకర జయంతి సందర్భంగా, సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా దేశ ప్రజలకు, ముఖ్యంగా జెన్-జీ యువతకు శంకరాచార్యుల అద్వైత సిద్ధాంతాన్ని పరిచయం చేయాలనే బృహత్తర సంకల్పంతో "శ్రీ ఆది శంకరాచార్య వైభవం" పేరిట రథయాత్ర ప్రారంభమైంది. ఈ కార్యక్రమం మంగళవారం సికింద్రాబాద్ తాడుబండ్ వీరాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా మంత్రి శ్రీధర్ బాబు హాజరుకాగా, గౌరవ అతిథులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకరయ్య పాల్గొన్నారు. ఆలయ అర్చకులు, ఈఓ నరేంద్ర ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో అతిథులను స్వాగతించి వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆది శంకరాచార్యుల జీవిత చరిత్రపై రూపొందించిన చిన్న పుస్తకాన్ని మంత్రి, ఎమ్మెల్యేలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వేద భారతి సంస్థ ఆధ్వర్యంలో రేవళ్ల అవధాని భావితరాలకు అద్వైత సిద్ధాంతాన్ని తెలియజేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. వేద ధర్మ పరిరక్షణకు సంస్థ చేస్తున్న కృషికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. దేశ యువత అద్వైత సిద్ధాంతంను అర్థం చేసుకుంటే సమాజంలో సానుకూల మార్పులు వస్తాయని అన్నారు. హిందువులలో ఐక్యతను పెంపొందించి వివిధ సంప్రదాయాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహనీయుడు ఆది శంకరాచార్యులని కొనియాడారు. శృంగేరి పీఠాధిపతి ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా 108 ప్రాంతాలలో 700 రోజులపాటు ఈ రథయాత్ర కొనసాగుతుందని, శంకరాచార్యుల విగ్రహాలను ప్రతిష్టిస్తూ అద్వైత సిద్ధాంతాన్ని విస్తృతంగా ప్రచారం చేయడం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సలహాదారు గోవింద హరి, వేద గాయత్రి, ముప్పిడి గోపాల్, ఏసీపీ గోపాల్ కృష్ణమూర్తి, ఇన్స్పెక్టర్ తిరుపతి రాజు, ఆలయ సిబ్బంది, వేద భారతి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 45 నిమిషాల్లో అదృశ్యమైన బాలుడు సురక్షితంగా లభ్యం

### -సీసీటీవీ ఆధారాలతో అల్వాల్ పోలీసుల చురుకైన చర్య
### - తల్లిదండ్రులకు క్షేమంగా అప్పగింత



**అల్వాల్ ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి )** అల్వాల్ పరిధిలో అదృశ్యమైన ఏడు సంవత్సరాల బాలుడిని కేవలం 45 నిమిషాల్లో గుర్తించి సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించిన ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. పోలీసుల వేగవంతమైన స్పందన, సమన్వయంతో బాలుడిని క్షేమంగా కనుగొనడం విశేషంగా నిలిచింది. వివరాల్లోకి వెళితే... లక్ష్మీనగర్ కాలనీ, లోతుకుంట ప్రాంతానికి చెందిన మయూర్ పురోహిత్ (7), ప్రథమ తరగతి విద్యార్థి. అతను వెంకట్రావ్‌పేట, ఇందిరానగర్, వెంకటాపురం ప్రాంతంలో కనిపించకుండా పోయినట్లు 20-04-2026 సాయంత్రం 5:30 గంటలకు సమాచారం అందింది. చిన్నారి అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే అల్వాల్ పోలీస్ స్టేషన్ అధికారులు అప్రమత్తమై చర్యలు ప్రారంభించారు. ఎస్‌హెచ్‌ఓ ఆదేశాల మేరకు ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, తక్షణమే గాలింపు చర్యలు చేపట్టారు. పోలీసు బృందాలు ఘటన స్థలానికి చేరుకుని పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించడంతో పాటు సీసీటీవీ కెమెరాలను పరిశీలించాయి. సుమారు 30కి పైగా కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించిన అనంతరం బాలుడు మిలిటరీ డెయిరీ ఫారం రోడ్డువైపు వెళ్లినట్లు గుర్తించారు. ఆ దిశగా గాలింపు చర్యలను ముమ్మరం చేసిన పోలీసులు, చివరకు డెయిరీ ఫారం రోడ్డులోని శోభా గార్డెన్స్ సమీపంలో బాలుడిని కేవలం 45 నిమిషాల్లో గుర్తించారు. వెంటనే బాలుడిని సురక్షితంగా తమ అదుపులోకి తీసుకుని, ఎస్‌హెచ్‌ఓ, ఎస్ఐ లక్ష్మణ్ రాజ్, ఎస్ఐ చంద్రశేఖర్ మరియు సిబ్బంది సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ ఘటనలో పోలీసుల వేగవంతమైన చర్యలు, సాంకేతిక పరిజ్ఞాన వినియోగం ప్రశంసనీయమని స్థానికులు అభిప్రాయపడ్డారు. చిన్నారి సురక్షితంగా లభించడం కుటుంబ సభ్యులకు ఊరటనిచ్చింది.

## అంగన్వాడీలకు స్మార్ట్‌ఫోన్లు.. సేవలు వేగవంతం!

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
### - సంక్షేమ వారం సందర్భంగా హాస్టల్ పరిశీలన



**చేవెళ్ల, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** "అంగన్వాడి టీచర్లు గ్రామీణ స్థాయిలో చిన్నారుల అభివృద్ధి, గర్భిణీ స్త్రీల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. వారికి ప్రభుత్వం అందజేస్తున్న స్మార్ట్‌ఫోన్లు సేవలను మరింత వేగవంతం చేసి పారదర్శకతను పెంచుతాయని చేవెళ్ల శాసనసభ్యులు శ్రీ కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల నియోజకవర్గంలోని నవాబుపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్వాడి టీచర్లకు ప్రభుత్వం నూతనంగా అందజేసిన స్మార్ట్‌ఫోన్లను ఆయన పంపిణీ చేశారు. ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో సంక్షేమ వారం సందర్భంగా మండల కేంద్రంలోని సంక్షేమ హాస్టల్‌ను పరిశీలించి సదుపాయాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. టెక్నాలజీ సహాయంతో సేవలను వేగంగా ప్రజలకు చేరవేయడం సాధ్యమవుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లల పోషణ, ఆరోగ్య పర్యవేక్షణ మరింత సమర్థవంతంగా జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. టీచర్లు ఈ స్మార్ట్‌ఫోన్లను సద్వినియోగం చేసుకుని మెరుగైన సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నకిలీ రిపోర్టర్లతో మసకబారుతున్న నిజమైన రిపోర్టర్ల ప్రతిష్ట

**వసూళ్లపై ఉన్న ప్రేమ ప్రజా సమస్యలపై లేని కొందరు నకిలీ రిపోర్టర్లు**

**ప్రజా సమస్యలపై కలాన్ని ఎక్కుపెట్టే జర్నలిస్టులను ప్రజలు గుర్తించాలి**

**జర్నలిస్టు, ఆర్టీఐ కార్యకర్త రాపోలు లింగస్వామి ఆవేదన**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 21 (ప్రజాజ్యోతి)** సమాజంలో నెలకొన్న సమస్యలపై వార్తా కథనాలు రాసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టుల కన్నా, మాటలతో మభ్యపెట్టి పబ్బం గడుపుకునే కొందరికే రోజులు ఉన్నాయని, ఈ విష సంస్కృతి రూపుమాపి నిజమైన జర్నలిస్టులను గుర్తించేలా ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని జర్నలిస్టు, ప్రముఖ ఆర్టీఐ కార్యకర్త రాపోలు లింగస్వామి అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో అయన నివాసంలో మాట్లాడుతూ ప్రస్తుత జర్నలిజం పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఒకప్పుడు జర్నలిస్టు అంటే సమాజానికి మార్గదర్శకుడు, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే వ్యక్తి. కానీ ఇప్పుడు కొందరి ప్రవర్తన వల్ల జర్నలిజం వృత్తికి కళంకం ఏర్పడే పరిస్థితులు దాపురించాయన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలు, రాజకీయ ఒత్తిళ్లు, డబ్బు కోసం కొందరు విలువలు మరిచిపోవడం వల్ల నిజాయితీగా పనిచేస్తున్న జర్నలిస్టులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వాస్తవాలను నిర్భయంగా వెల్లడించే జర్నలిస్టులను ప్రోత్సహించాల్సిన సమయంలో వారిని నిరుత్సాహపరిచే పరిస్థితులు నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో వార్తల కంటే ప్రచారం, వాస్తవాల కంటే వదంతులకు ఎక్కువ ప్రాధాన్యత పెరుగుతోందన్నారు. సోషల్ మీడియా ప్రభావంతో నిర్ధారణ లేని సమాచారం వేగంగా వ్యాప్తి చెందడం వల్ల జర్నలిజం విశ్వసనీయత దెబ్బతింటోందని అన్నారు. జర్నలిజం ఒక బాధ్యతాయుతమైన వృత్తి అని, ప్రజల తరఫున ప్రశ్నించే శక్తి జర్నలిస్టుకే ఉంటుందని తెలిపారు. జర్నలిస్టులు విలువలు, నైతికత, నిబద్ధతతో పనిచేస్తేనే సమాజంలో మళ్లీ గౌరవం పెరుగుతుందన్నారు. ప్రజలు కూడా నిజమైన జర్నలిస్టులను, నకిలీ జర్నలిస్టులను గుర్తించాలని సూచించారు. ప్రభుత్వాలు, మీడియా సంస్థలు, ప్రజలు కలిసి జర్నలిజాన్ని కాపాడాల్సిన అవసరం ఉందని, లేకపోతే భవిష్యత్తులో ప్రజల సమస్యలను నిజాయితీగా వెలుగులోకి తీసుకొచ్చే వేదికలు తగ్గిపోతాయని ఆయన హెచ్చరించారు

# కాంగ్రెస్ నిర్ణయాలతో బడుగు వర్గాలకు అన్యాయం -- బీజేపీ నేత రామకృష్ణ

**-డీలిమిటేషన్ అడ్డుకోవడం వల్ల ఆశావాహులకు నష్టం...**

**కార్యకర్తలు ఏకమై పోరాడాలని పిలుపు**



**బోయినపల్లి, ఏప్రిల్ 21. (ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ నిర్ణయాల వల్ల మహిళలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని బీజేపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, కంటోన్మెంట్ బోర్డు మాజీ నామినేటెడ్ సభ్యుడు బి. జె. రామకృష్ణ మండిపడ్డారు. మంగళవారం మహేంద్ర హిల్స్‌లోని తన నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదని ఆరోపించారు. డీలిమిటేషన్ ప్రక్రియను అడ్డుకోవడం ద్వారా ప్రతి పార్టీలో పనిచేస్తున్న బడుగు, బలహీన వర్గాలకు చెందిన కార్యకర్తలకు అవకాశాలు లేకుండా చేస్తున్నారని విమర్శించారు. డీలిమిటేషన్ అమలైతే కొత్తగా అసెంబ్లీ స్థానాలు పెరిగి, ఆశావాహులకు అవకాశం లభించేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరిగే అవకాశం ఉండేదని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోదీ నాయకత్వంలో తీసుకున్న నిర్ణయాలతో సాధారణ కార్యకర్తలకు కూడా అవకాశాలు లభించే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు డీలిమిటేషన్ బిల్లును వ్యతిరేకించడం వల్ల ఆ అవకాశాలు దూరమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ మరియు అనుబంధ పార్టీల నాయకులు కేవలం తమ కుటుంబ సభ్యులు, ఆర్థికంగా బలమైన వర్గాలకు మాత్రమే టికెట్లు ఇస్తున్నారని ఆరోపించారు. దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడుతున్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యకర్తలు కేవలం సమావేశాల్లో పాల్గొనే స్థాయిలోనే పరిమితం కాకుండా, తమ హక్కుల కోసం పార్టీలకు అతీతంగా ఏకమై పోరాడాలని రామకృష్ణ పిలుపునిచ్చారు.

# తలకొండపల్లి ఫారెస్ట్‌లో అగ్నికి ఆహుతైన చెట్లు

**- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఫారెస్ట్ అధికారులు..**





**తలకొండపల్లి ఏప్రిల్21 (ప్రజాజ్యోతి);** సకల జీవ కోటికి ప్రాణవాయువునిచ్చే పచ్చని చెట్లను కాపాడవలసిన ఫారెస్ట్ అధికారులు నిద్ర మత్తులో తేలడంతో అగ్నికి ఆహుతై వేలాది మొక్కలు దగ్ధం అయినా సంఘటన తలకొండపల్లిలో మండల పరిధిలోని ఫారెస్ట్‌లో చోటుకుంది. స్థానికుల కథనం ప్రకారం రంగారెడ్డి జిల్లాలోని ఆమనగల్ ఫారెస్ట్ పరిధిలోని తలకొండపల్లి మండలం పడకల్ ఫారెస్ట్ శివారు ప్రాంతంలో అర్ధరాత్రి ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు చెలరేగి అడవి మొత్తం అగ్నికి ఆహుతైందనిపరిసర గ్రామాల ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తలకొండపల్లి చౌరస్తా నుండి కడ్తాల్ వెళ్లే మార్గమధ్యంలోని తుమ్మల కుంట తండా, సాలార్ పూర్, చీపునుంతల గ్రామాల శివారు ప్రాంతంలోని ఫారెస్ట్ ప్రాంతాల్లో ఒక్కసారిగా మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడంతో నీలగిరి, కానుగు, వెదురు, మోదుగు తదితర పెద్ద పెద్ద చెట్లు మొత్తం కాలి అగ్నికి ఆహుతి అయ్యాయి. సోమవారం రాత్రి స్థానికుల సమాచారం మేరకు తలకొండపల్లి సీఐ జానకిరామిరెడ్డి, ఎస్ఐ శేఖర్ లు వెంటనే స్పందించి అందుబాటులో ఉన్న ఏఎస్ఐ విష్ణువర్ధన్ రెడ్డి, మరి కొంతమంది కానిస్టేబుల్ లను సంఘటనా స్థలానికి పంపించారు. మంటలు పెద్ద ఎత్తున వ్యాపించడాన్ని గమనించిన స్థానిక పోలీసులు ముందుగా మహేశ్వరం ఫైర్ స్టేషన్కు సమాచారం అందించారు. సకాలంలో వారు కూడా స్పందించకపోవడంతో మళ్లీ షాద్‌నగర్ నుండి అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఫైర్ ఇంజన్ పిలిపించి మంటలను చాకచక్యంగా అర్పించారు. అర్ధరాత్రి సమయంలో ఫారెస్ట్ లో పెద్ద ఎత్తున మంటలు వ్యాపించడంతో పోలీసులకు కూడా మంటలు అర్పించడానికి తమ శాయశక్తులా కృషి చేశారని స్థానికులు పేర్కొంటున్నారు. ఆమనగల్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ ను పలువురు నాయకులు సమాచారం అందించడంలో ఆయన అందుబాటులో లేనని సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది. చివరకు కేశంపేట(పడకల్) సెక్షన్ ఆఫీసర్ అన్వర్ హుస్సేన్ ను వివరణ కోరగా అర్ధరాత్రి మంటలు వ్యాపించిన విషయం మా దృష్టికి వచ్చిందని, తాను ప్రస్తుతం హైదరాబాదులో ఉన్నానని, అందుబాటులో ఉన్న తమ వాచర్లను అదే రాత్రి అక్కడికి పంపించి పచ్చి ఆకులు, కొమ్మమంగళవారం ఉదయం ఆమనగల్ ఫారెస్ట్ రేంజర్ ఆఫీసర్ ను దిశ వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులో లేరు. చివరకు కేశంపేట(పడకల్) సెక్షన్ ఆఫీసర్ అన్వర్ హుస్సేన్ ను వివరణ కోరగా అర్ధరాత్రి మంటలు వ్యాపించిన విషయం మా దృష్టికి వచ్చిందని, తాను ప్రస్తుతం హైదరాబాదులో ఉన్నానని, అందుబాటులో ఉన్న తమ వాచర్లను అదే రాత్రి అక్కడికి పంపించి పచ్చి ఆకులు, కొమ్మల సహాయంతో మంటలను ఆర్పించానని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. స్థానిక పోలీసులు మాత్రం ఫారెస్ట్ అధికారులు అక్కడికి ఎవరూ రాలేదని, తెల్లవారులు తాము అక్కడే ఉండి షాద్నగర్ నుండి ఫైర్ ఇంజన్ ను పిలిపించి మంటలు పూర్తిస్థాయిలో అదుపులోకి తీసుకొచ్చామని పేర్కొంటున్నారు. పోలీసులు ఫైర్ ఇంజన్ సహాయంతో మంటలు ఆర్పిన విషయం కూడా స్థానిక ఫారెస్ట్ అధికారులకు తెలియకపోవడం కొసమెరుపు. ఇప్పటికైనా సంబంధిత ఫారెస్ట్ అధికారులు స్పందించి ఎంత మొత్తంలో అడవి కాలిపోయింది, ఎన్ని జంతువులు చనిపోయాయి, ఎన్ని మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయో ఎంత నష్టం వాటిల్లిందనే విషయాన్ని స్పష్టం చేయాల్సిన అవసరం ఉంది.

# ఇంద్రసేనారెడ్డి జన్మదిన వేడుకలు

**- శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి**



**చేవెళ్ల ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆయనను శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, శ్రీకాంత్ రెడ్డి, అశోక్, శేఖర్ రెడ్డి, గణేష్, అభిషేకర్ రెడ్డి, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళాల అభ్యున్నతి కోసమే బిల్లును ప్రవేశపెట్టిన బిజెపి

**-రెండు రోజులుగా బీజేపీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు**

**-రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్,**

**-మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా**



**తాండూరు ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ బిజెపి అధ్యక్షుడు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 28వ వార్డ్ కౌన్సిలర్ నాగారం మల్లేశం, తాండూర్ మండల ప్రధాన కార్యదర్శి మఠం మల్లు, ఆధ్వర్యంలో కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, యలల మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి సర్కార్ మహిళల అభ్యున్నతి కోసం దేశవ్యాప్తంగా 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలనే సంకల్పంతో పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లుకు వ్యతిరేకంగా ఓటింగ్ వేసిన కాంగ్రెస్, ఇతర పార్టీలను ప్రజలు నమ్మొద్దని చెప్పారు. రెండు రోజులపాటు జరిగిన శిక్షణ తరగతులలో బిజెపి బోలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. ఇప్పటికైనా మహిళలు గ్రహించి బిజెపి పార్టీకి మద్దతు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండల బీజేపీ అధ్యక్షుడు వీరేశం, యాలాల్ మండల బీజేపీ అధ్యక్షుడు శివప్రసాద్, సీనియర్ నాయకులు మనోహర్ రావు, భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, జిల్లా నాయకులు పటేల్ విజయ్ కుమార్, బంటారం భద్రేశ్వర్, మల్లేష్ యాదవ్, పూజారి పాండు, మున్సిపల్ కౌన్సిలర్లు అంతారం కిరణ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ సిబ్బంది సంక్షేమానికి కో-ఆపరేటివ్ సొసైటీ అండ - ఎస్పీ స్నేహ మెహ్రా




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి):** జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం జిల్లా పోలీస్ కో–ఆపరేటివ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఎస్పీ స్నేహ మెహ్రా ఆధ్వర్యంలో జరిగింది. గత ఆర్థిక సంవత్సరంలో సొసైటీ పురోగతి, సిబ్బందికి అందించిన రుణాలు, సంక్షేమ కార్యక్రమాలను కార్యనిర్వాహక సభ్యులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది, వారి కుటుంబాల సంక్షేమానికి సొసైటీ కీలకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. మెరిట్ స్కాలర్‌షిప్‌లు, అత్యవసర రుణాలు, విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలను అభినందించారు. పదవీ విరమణ పొందిన వారికి గౌరవ బహుమతులు అందజేస్తున్నట్లు తెలిపారు. సమావేశాలు నిరంతరం నిర్వహిస్తూ పారదర్శకతతో అందరికీ సమన్యాయం చేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న సిబ్బందికి అండగా నిలవడమే సొసైటీ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఏఆర్ డీఎస్పీ వీరేశ్, ఆర్ఐ నాగరాజు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు టి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లాలో ఉత్సాహంగా వెల్ఫేర్ వీక్ వేడుకలు




**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న వెల్ఫేర్ వీక్ కార్యక్రమాలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 83 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో సాంస్కృతిక, క్రీడా పోటీలు నిర్వహించారు. పాటలు, నృత్యాలు, నాటికలు, కవితా పఠనం, డ్రాయింగ్, వక్తృత్వం, క్విజ్ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరై విద్యార్థులను ప్రోత్సహించారు. జిల్లా కలెక్టర్ దీపక్ తివారి బంట్వారం కెజిబివి బాలికల వసతి గృహాన్ని సందర్శించి కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో, కలెక్టర్ ఆదేశాల మేరకు కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

## చేపల వేటకు వెళ్లిన వ్యక్తి మరణం.

### కోటపల్లి చెరువులో సంఘటన.



**కోటపల్లి, ఏప్రిల్ 21(ప్రజా జ్యోతి)**:కోటపల్లి మండల కేంద్రాలో ని చెరువులో చేపల వేటకు వెళ్లిన వ్యక్తి కాళ్లకు వల్ల చుట్టుకొని చనిపోయిన సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ ఐ శైలజ తెలిపిన వివరాల ప్రకారం తేదీ 21 ఏప్రిల్ 2026 నాడు సమయం 11 గంటలు కోటపల్లి గ్రామానికి చెందినటువంటి చాపల రాములు తండ్రి శంకరయ్య వయసు 42 సంవత్సరాలు మరియు అతని కొడుకు శరత్ తో కలిసి కోటపల్లి చెరువుకు చేపలు పట్టడానికి వెళ్లారు, రాములు చెరువులోకి దిగి చేపలు పడుతుండగా అదే సమయంలో కొడుకు శరత్ ఒడ్డున కూర్చున్నాడు తర్వాత కొద్ది సేపటికి రాములు చేపలు పడుతూన్న సమయంలో తన కాళ్లకు చేపలు పట్టే వల చుట్టుకోవడంతో నీటిలో మునుగిపోయాడు. అక్కడే ఉన్న అతడి తమ్ముడు చాపల వెంకటేశం రాముల కోసం వెతకగా దొరకకపోవడంతో ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు విషయం తెలిపి తర్వాత రాములు కోసం వెతకగా అతడు చనిపోయి దొరికినాడు అట్టి విషయం గురించి రాములు భార్య చాపల అరుణ ఫిర్యాదు మేరకు కోటిపల్లి ఎస్ ఐ ఎం శైలజ కేసు నమోదు చేసి డెడ్ బాడీ పోస్టుమార్టం నిమిత్తం మర్పల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది అని ఎస్ఐ శైలజ తెలిపారు.

# అత్యధికంగా పలికిన కొబ్బరికాయల వేలం పాట

**-భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగనివ్వొద్దు**

**-భక్తుల రద్దీ పెరిగే అవకాశం**

**-అమ్మవారి ఆశీస్సులతో అంతా మంచే జరుగుతుంది**

**-దేవదాయ కమిటీ చైర్మన్ పటేల్ ప్రవీణ్ కుమార్ రెడ్డి**

**తాండూరు ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి :-**వికారాబాద్ జిల్లా తాండూరు మండలం కొత్లాపూర్ గ్రామ శివారులోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంగళవారం రోజు కొబ్బరి కాయలు, పార్కింగ్, తైబజారు వంటి నిర్వహణ కోసం దేవదాయశాఖ అధికారులు, ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ ప్రవీణ్ కుమార్ రెడ్డి సమక్షంలో వేలం పాట కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించారు. ఇట్టి వేలం పాటలో భాగంగా కొబ్బరి కాయాల వేలం పాటలో రూ. 3 లక్షల 60 వేలు కాగా , పార్కింగ్ నిర్వహణ కోసం రూ. 2 లక్షలు,తైబజార్ నిర్వహణ కోసం రూ. 1 లక్ష 9 వేలు, కాగా పప్పు దినుసులు రూ. 47 రూపాయలకు బహిరంగ వేలం పాటలో పలువురు దక్కించుకున్నారు. ఇందుకోసం మొత్తం ఆలయానికి వచ్చే ఆదాయం రూ. 7 లక్షల 16 వేల రూపాయలు రానున్నట్లు దేవాదాయ శాఖ ఈఓ శేఖర్ గౌడ్ తెలిపారు. వచ్చే నెల మొదటి వారం నుంచి నెల రోజుల పాటు జాతర ఉత్సవాలు జరగనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఈవో శేఖర్ గౌడ్ తెలిపారు. ఏడది జాతర ఉత్సవాలకు భక్తులు భారీగా తరలి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పార్కింగ్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు కరణ్ కోట్ పోలీసుల సహాయ సహకారాలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ డైరక్టర్లు సుజాత నర్సిములు. రాజు, జీ. రాజు. లక్ష్మి, నాయకులు వెంకట్రాంరెడ్డి, మాజీ సర్పంచ్ సాయిలు, బస్సిరెడ్డి, ప్రదీప్ రెడ్డి, శంషోద్దీన్, బి.రాజు, వెంకట్రెడ్డి శాంతప్ప,గోపాల్. లాలయ్యగౌడ్, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



# అల్లాపూర్ లో పందుల బెడదా!

**-ఇండ్ల మధ్యనే సంచరిస్తున్న పందులు**

**-ఆందోళన వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు**

**-పట్టించుకోని పాలకులు**



**తాండూరు ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి: –** తాండూర్ మండలం అల్లాపూర్ గ్రామంలో రోజు రోజుకు ఊర పందుల బెడద పెరిగిపోతుందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పందుల బెడదను నివారించడం కోసం ఎలాంటి చర్యలు చేపట్టలేకపోతున్నారని స్థానిక సర్పంచ్ తో పాటు పంచాయతీ కార్యదర్శి పై స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. గుంపులు గుంపులుగా సంచరిస్తున్న ఊర పంందులు ఇళ్ళ ముందు ఉన్న మురుగు కాలువలో స్థావరాలుగా ఏర్పాటు చేసుకోవడంతో పాటు ఇళ్ల వద్ద ఎలాంటి పదార్థాలు ఉన్న కూడా తినే ప్రయత్నం చేస్తున్నాయని గుర్తు చేశారు. అంతేకాకుండా వేసవి కాలం కదా అని ఆరు బయట కూర్చుని తిందాం అనుకున్నా పందుల నుండి వచ్చే దోమల కాటుకు గురవుతున్నామని చెప్పారు. పందుల బెడదను అరికట్టడం కోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పాలకులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు స్థానికులు. గ్రామంలో వందలాది ఊర పందులు స్థావరాలుగా ఏర్పాటు చేసుకున్న పట్టించుకోరా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు . ఏ ఇంటి ముందు చూసిన పదుల సంఖ్యలో పందులు చుసిన పదుల సంఖ్యలో పందులు దర్శనమిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కసారిగా తరలివచ్చిన ఊర పందులు మురుగు నీటి కాలువలో మునిగి తేలడంతో కంపు కంపు వాసన భరించలేకపోతున్నామని స్థానిక ప్రజలు చెప్తున్నారు. పందుల నిర్వాహకులు మాత్రం తమకేమీ పట్టనట్లు పది హేను రోజులకోసారి వచ్చి పందులను ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గుర్తు చేశారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి పందులను నివారించాలని కోరుతున్నారు.



# పాత నేరస్తుల కదలికలపై తాండూర్ పోలీసుల నిఘా

**-రైల్వే స్టేషన్ లో అణువణువు తనిఖీ**

**-ఎస్పీ ఆదేశాలతోనే తనిఖీ చేపట్టాం**

**-తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య**



తాండూరు ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి:– పాత నేరస్తుల కదలికలపై తాండూరు పోలీసులు ప్రత్యేకంగా నిఘా పెట్టారు. వికారాబాద్ జిల్లా ఎస్ పి స్నేహమేహ్రా ఆదేశాల మేరకు మంగళవారం నాడు తాండూరు డిఎస్పి నర్సింగ్ యాదయ్య, పట్టణ సీఐ పరమేశ్వర్ ఆధ్వర్యంలో పాత నేరస్తులను గుర్తించేందుకు తనిఖీ నిర్వహించారు. ముఖ్యంగా ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలైన తాండూర్ బస్ స్టేషన్, రైల్వేస్టేషన్ పరిసర ప్రాంతాల్లో గట్టి పోలీస్ బందోబస్తు మధ్య ఆకస్మిక తనిఖీలు చేపట్టడంతో పలువురు ప్రజలు ప్రయాణికులు ఆందోళనకు గురయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే పాత నేరస్తుల కదలికలపై అనుమానాలు రావడంతోనే ఈతనిఖీలు చేపట్టామని చెప్పారు. పాత నేరస్తులను గుర్తించడం కోసం పాపులన్ డివైస్ మిషన్ ద్వారా తనిఖీలు చేయడం జరిందన్నారు. ప్రయాణికులు తీసుకువచ్చే బ్యాగులను కూడ తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో తాండూర్ పట్టణ ఎస్ఐలు అంబర్య, సాజీద్, పుష్పలత, సిబ్బంది ఉన్నారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన మహిళా సిఐ, ఎస్ఐ - వికారాబాద్‌లో కలకలం



**వికారాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** భార్యాభర్తల వివాదం కేసులో స్టేషన్ బెయిల్ మంజూరు చేయడానికి లంచం డిమాండ్ చేసి, తీసుకుంటూ మహిళా పోలీస్ స్టేషన్ సిఐ, ఎస్ఐలు ఏసీబీ అధికారులకు చిక్కిన సంఘటన వికారాబాద్ జిల్లా కేంద్రంలో సంచలనం సృష్టించింది. ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం... తాండూరు పట్టణానికి చెందిన భార్యాభర్తల మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో భార్య, భర్తతో పాటు కుటుంబ సభ్యులపై మొత్తం ఆరుగురిపై ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసిన మహిళా సిఐ, స్టేషన్ బెయిల్ కోసం ప్రతి వ్యక్తికి రూ. 10 వేల చొప్పున మొత్తం రూ. 60 వేలు డిమాండ్ చేసింది. అంత మొత్తం ఇవ్వలేనని బాధితుడు వేడుకోవడంతో, రూ. 40 వేల వద్ద ఒప్పందం కుదిరింది. ఇందులో భాగంగా మొదటి విడతగా రూ. 20 వేలు లంచం తీసుకుంటున్న సమయంలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సరోజ, ఎస్ఐ రాణి లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నామని, మంగళవారం మహిళా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఇద్దరినీ విచారించినట్లు డీఎస్పీ తెలిపారు. అదేవిధంగా సిఐ సరోజ నివాసంలో కూడా సోదాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ సంఘటనతో వికారాబాద్‌లో పోలీసు వ్యవస్థపై చర్చ మొదలైందని స్థానికులు పేర్కొంటున్నారు.

# పరిశుభ్రతే ప్రగతికి మార్గం -- కేసారం సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య ఆదర్శ చర్యలు

**మోమిన్ పేట్. ఏప్రిల్ 21( ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధికి పరిశుభ్రతే పునాది అనే నమ్మకంతో కేసారం గ్రామ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య పరిశుభ్రత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలోని ప్రతి గల్లీలో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగిస్తూ, శుభ్రతకు పెద్దపీట వేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రహదారులు, కాలనీలు, ప్రజా ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి, పచ్చదనంతో పాటు పరిశుభ్రతను పెంపొందించే దిశగా చర్యలు చేపడుతున్నారు. సర్పంచ్ స్వయంగా ముందుండి పనులు పర్యవేక్షించడం గ్రామస్తులకు ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచితేనే వ్యాధులను నివారించవచ్చని, ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువత సైతం చురుకుగా పాల్గొని తమ గ్రామాన్ని స్వచ్ఛంగా మార్చేందుకు



సహకరిస్తున్నారు. సర్పంచ్ తీసుకున్న ఈ చర్యలను గ్రామ ప్రజలు అభినందిస్తూ, కేసారం గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష వ్యక్తం చేస్తున్నారు.

## పరిగి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ కో-ఆప్షన్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు



**పరిగి, ఏప్రిల్ 21 (ప్రజా జ్యోతి):** పరిగి మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కో-ఆప్షన్ సభ్యుల అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అభ్యర్థులైన అన్వర్ హుస్సేన్, మీర్ తాహేర్ అలీ, శివనోళ్ళ భాస్కర్, అ-ర్చన రవికుమార్, ఎదిరే కృష్ణ, సమీర్ మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యకు నామినేషన్ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఆర్ ఆంజనేయులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహేమూద్ అలీ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు వారాల రవీందర్, రవికుమార్, మాజీ కౌన్సిలర్ మౌలానా తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో రేపు పటిక శివలింగ ప్రతిష్ఠాపన మహోత్సవం

### -స్థానిక సర్పంచ్ జమ్ముల రజిత నర్సింలు, ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 21 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జంబుల రజిత నర్సింలు, ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ,శ్రీనివాస్ మాజీ సర్పంచ్ నీరజ వీర సింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నూతన శివాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. గుళ్ళు సీంతాల బసవేశ్వర నూతన శివాలయలో పటిక లింగ ప్రతిష్టాపన లో భాగంగా శ్రీ రేణుక ఎల్లమ్మ,పోచమ్మ అమ్మవార్లకు మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు వేద శాస్త్ర పండితుల ఆధ్వర్యంలో కాశీ నుండి కొత్తపల్లి గ్రామానికి తీసుకొచ్చిన ప్రత్యేక పట్టిక శివ లింగానికి గ్రామదేవతలకు ప్రతి ఇంటి నుండి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని నీటితో జలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బంధుమిత్రులు మహిళలు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపదల తొలగింపు:

**కొడంగల్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :**



వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపల్ పరిధి లోని ఎనిమిదవ వార్డు వడ్డెర గల్లి లో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్లపదలను మున్సిపల్ చైర్మన్ ఎన్ఎం నందవరం ప్రశాంత్ గుప్తా ఆదేశాలను మేరకు జెసిబి తో తొలగించడం జరిగి ందని జరుగుతున్న పనులను మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్ పరిశీలించడం జరిగిందని ఓ ప్రకటనలో తెలిపారు.

## కోడంగల్ మున్సిపాలిటీకి నూతనంగా నలుగురు కోప్షన్ మెంబర్లు ఏకగ్రీవ ఎన్నిక:



**కోడంగల్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :** వికారాబాద్ జిల్లా కొడంగల్ మున్సిపాలిటీకి నలుగురు ఏకగ్రీవంగా కోఆప్షన్ మెంబర్లు ఎన్నికయ్యారు, కొడంగల్ మున్సిపల్ చైర్మన్ ఎం ప్రశాంత్ గుప్తా అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో జనరల్ స్థానం నుంచి సావిత్రమ్మ , రమేష్‌బాబు , మైనారిటీ వర్గం నుంచి షరీఫా బేగం, మునీర్లను ఏకగ్రీవ తీర్మానంతో ఎన్నుకున్నారు ఈ కార్యక్రమాన్ని లో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ , వైస్ చైర్మన్ శంకర్ నాయక్ కౌన్సిలర్లు కృష్ణంరాజు, రాజశేఖర్ , సుష్మ , అనిత , బాలమ్మ, లక్ష్మమ్మ, సనా ఆఫ్రిన్ , హమీద్, తదితరులు పాల్గొన్నారు.

## జనగణన సర్వే విధులు సీనియర్ ఉపాధ్యాయులకు కేటాయించాలి

**బషీరాబాద్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** జన గణన సర్వే విధులు సీనియారిటీ ప్రకారం విధులు కేటాయించాలని బషీరాబాద్ మండల ఉపాధ్యాయ సంఘం నాయకులు నర్సిరెడ్డి ,రవికాంత్, రవీందర్, రాఘవరెడ్డి, పేర్కొన్నారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో ఉప తాసిల్దార్ రుక్సానా బేగం కు వినతి పత్రం అందించడం జరిగింది. ఒక్కొక్క పాఠశాలలో పదిమంది ఉపాధ్యాయులకు విధులు కేటాయించారని, మరికొన్ని పాఠశాలలో ఒక ఉపాధ్యాయునికి కూడా కేటాయించకపోవడం ఏమిటి అన్నారు. ఆయా గ్రామాలలో పాఠశాలలో పనిచేసే సీనియర్ ఉపాధ్యాయులకు అవకాశం ఇవ్వాలని, వారు కాదు అనుకుంటే జూనియర్లకు అవకాశం కల్పించాలని. తమకు అనుకూలమైన వారి పేర్లను రాసి నిబంధనలను పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## బాలికల హాస్టల్‌ను సందర్శించిన ఆర్ఐ సుధా



**బషీరాబాద్ ఏప్రిల్ 21 ప్రజాజ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో మంగళవారం రోజు సంక్షేమ వారోత్సవం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక భాగంగా ఎస్సీ ఎస్టీ బాలికల హాస్టల్‌ను ఆర్ ఐ సుధా సందర్శించడం జరిగింది. హాస్టల్లోని వసతులు, పరిశుభ్రత, రోజు వండి పెట్టే మెనూ ఏ విధంగా ఉందని విద్యార్థి సమస్యలను అడిగి తెలుసుకున్నారు, ఆహారం నాణ్యత,భద్రత ఏర్పాట్లపై సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. మంచి నూనె ప్యాకెట్స్ డేట్స్ ఉన్నాయా లేదే అని పరిశీలించారు, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుపై దృష్టి పెట్టాలనిఅన్నారు. మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల, గ్రామం పేరు నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వాడను రాధిక, విజిత, హాస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ వారోత్సవంలో భాగంగా హాస్టల్ సందర్శించిన నోడల్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్



**బషీరాబాద్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి** సంక్షేమ వారోత్సవ సందర్భంగా నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 20 తారీకు నుండి 25, వరకు ఈ కార్యక్రమంలో భాగంగా నోడల్ ఆఫీసర్ డాక్టర్ గోపాల్ మంగళవారం రోజు మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టలను సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్లోని వసతులను, పరిశుభ్రత విద్యార్థుల పరిస్థితులను పరిశీలించి, వారికి అందుతున్న ఆహారం నాణ్యతను వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా చదువుకు అనుకూలంగా వాతావరణం కల్పించాలని సిబ్బందికి సూచించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా హాస్టల్ వారోత్సవ రెండవ రోజు కార్యక్రమంలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ,పోటీలు నిర్వహించారు వీటిలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ హాస్టల్ వార్డెన్ రాజేష్, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెండోసారి కోఆప్షన్ సభ్యులుగా సయ్యద్ మునీర్:

### ఏకగ్రీవ ఎన్నికతో అభినందనల వెలువ

### శాలువ పూలమాలతో ఘనంగా సన్మానం



**కోడంగల్ ఏప్రిల్ 21 ప్రజా జ్యోతి న్యూస్ :** మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులుగా సయ్యద్ మునీర్ మరోసారి ఎన్నికయ్యారు, మున్సిపల్ కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో మరోమారు కో ఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, తనకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఎనుముల తిరుపతి రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఏకగ్రీవంగా ఎన్నుకున్న కౌన్సిలర్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నుకున్నందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మున్సిపల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు, కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన మున్నీర్ ను మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్, వైస్ చైర్మన్ శంకర్ నాయక్, కౌన్సిలర్లు, మురారి వశిష్ట , బంధువులు, స్నేహితులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు.